జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డీఏ పెంపు

పతిపాదనలకు కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం

న్యూఢిల్లీ,మార్చి28(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం

మిగతా1 2లో..

శనగరైతులకు కేంద్రం ఊరట

దిగుమతులపై 10శాతం సుంకం

న్యూఢిల్లీ,మార్చి28(ప్రజాజ్యోతి): దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 29 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 21 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:16 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

మయన్మార్, థాయిలాండ్‌లో భారీ భూకంపం

- భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం
- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతలం
- భూకంప తీవ్రతకు పలుభవనాలు నేలమట్టం
- శిథిలాలను పరిశీలించిన సైనిక ప్రతినిధి
- భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా
- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట
- బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్
- భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం

న్యూఢిల్లీమార్చి28(ప్రజాజ్యోతి): మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా,

మిగతా 2లో..

జాతీయ హోదా ఇవ్వలేం

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై కేంద్రం వెనక్కు

హైదరాబాద్, మార్చి28(ప్రజాజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు

రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

హైదరాబాద్, మార్చి28(ప్రజాజ్యోతి): మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్‌అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్‌ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

భావస్వేచ్ఛను గౌరవించాలి

అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది

సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి28(ప్రజాజ్యోతి): కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖాన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది.

మిగతా 12లో..

బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు కసరత్తు

సజ్జనార్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు

హైదరాబాద్, మార్చి28(ప్రజాజ్యోతి): బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను

మిగతా 2లో..

చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

బీఆర్ఎస్ నేతలు వినోద్, తదితరుల వెల్లడి

హన్మకొండ,మార్చి28(ప్రజాజ్యోతి): హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు.

మిగతా 2లో..

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి

15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసింది

- ఆత్మహత్యల తెలంగాణగా మారింది
- సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం
- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- కాంగ్రెస్ విధానాలతో కుప్పకూలిన రియల్ రంగం
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

వరంగల్, మార్చి28(ప్రజాజ్యోతి): నాటి బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్‌లో గత

మిగతా 2లో..

సంపాదకీయం

నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్దం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్షణ ఎక్కువ. సిద్దాంత నిబద్దతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్దాంతం ఇది. ఈ సిద్దాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷–ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రదర్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్దాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

శనగరైతులకు కేంద్రం ఊరట

మొదటిపేజీ తరువాయి..

సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు-చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అభాగ్యంగా మారిందని విమర్శించారు.

హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49శాతం తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41శాతం క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేటీ-ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్దాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. 'జాగో తెలంగాణ జాగో!' అంటూ తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి, హైదరాబాద్ నగరాభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై కేటీఆర్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

అర్హులందరికీ కార్డులు, సన్నబియ్యం

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

నల్లగొండ,మార్చి28(ప్రజాజ్యోతి): అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డీఏ పెంపు

మొదటిపేజీ తరువాయి..

నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటు-ంది.

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ (భూసేకరణ) విభాగము

ఫారం -VII

(డిక్లరేషన్ / రూడి ప్రకటన)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ నెం. 25(1) అనుసరించి)

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం.జి3/4210/2023 తేది:24-03-2025

రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ ఫైల్ నెం.డి/1311/2024 తేది:19-03-2025

గెజిట్ నెంబరు. 25/2025 తేది:24-03-2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్టపరిచిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలము పోతారం గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 20.11 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి కుడి వైపు ప్రధాన కాలువపై డిస్ట్రిబ్యూటరీల మైనర్లు & సబ్ మైనర్లు నిర్మాణ నిమిత్తము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భూమిని దిగువన పేర్కొనుటకు నిర్ణయించినారు.

కావున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలము పోతారం గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 20.11 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి కుడి వైపు ప్రధాన కాలువపై డిస్ట్రిబ్యూటరీల మైనర్లు & సబ్ మైనర్లు నిర్మాణ నిమిత్తము కొరకు భూసేకరణ ప్రామాణిక కొలతలు గల భూమిని దిగువ వివరించిన విధముగా రూడి ప్రకటన (డిక్లరేషన్) చేయబడుచున్నాము.

షెడ్యూల్

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	సర్వే నెంబర్ లో విస్తీర్ణం	సర్వే నెంబర్ లో మిగిలిన విస్తీర్ణం	పట్టాదారు పేరు & అనుభవదారు పేరు	సర్వే నెంబర్ లో సేకరించిన విస్తీర్ణం
1	2	3	4	5	6
గ్రామము: పోతారం				మండలము: హుస్నాబాద్	జిల్లా: సిద్దిపేట
గౌరవెల్లి కుడి వైపు ప్రధాన కాలువపై కి.మీ. 0.000 నుండి కి.మీ. 3.600 వరకు డి4 యొక్క మైనర్ -7లో తవ్వడం కోసం					
1	200	మెట్ట/ పట్టా	0.19	గుగులోతు హన్మంతు తండ్రి గోలియా (0.16)	1-పశువులశాల,1-దేవ చెట్టు,3-జామ చెట్టు,1-అరటి చెట్టు 2-దానిమ్మ చెట్టు,2-సీతాఫలం చెట్లు
				బావుద్యా పూల్ సింగ్ తండ్రి వెంకటి (0.02)	
				బిటి రోడ్ (0.01)	
2	201	మెట్ట/ పట్టా	0.14	బావుద్యా పూల్ సింగ్ తండ్రి వెంకటి (0.09)	
				బైరి శ్రీనివాస్ తండ్రి గంగాస్వామి (0.02)	
				వేముల భాస్కర్ రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి (0.03)	3-దేవ చెట్లు, 1-మర్రి చెట్టు
3	202	మెట్ట/ పట్టా	0.03	బైరి శ్రీనివాస్ తండ్రి గంగాస్వామి (0.03)	
4	204	మెట్ట/ పట్టా	0.37	వేముల భాస్కర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి (0.15)	5-దేవ చెట్లు, 5-మామిడి చెట్లు
				బైరి శ్రీనివాస్ తండ్రి గంగాస్వామి (0.11)	5-దేవ చెట్లు
				భాస్కర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి(0.09)	5-దేవ చెట్లు
				నంగునూరి వెంకట్రాజం (0.02)	
5	259	మెట్ట/ పట్టా	0.31	నంగునూరి వెంకట్రాజం (0.2350)	10-దేవ చెట్లు, 6-సరోంగ్ చెట్లు
				భాస్కర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి (0.03)	30-టేకు చెట్లు, 2-దేవ చెట్లు
				గద్దం లక్ష్మీనారాయణ తండ్రి రామచంద్రయ్య (0.0460)	
6	258	మెట్ట/ పట్టా	0.01	గద్దం లక్ష్మీనారాయణ తండ్రి రామచంద్రయ్య (0.01)	
7	251	మెట్ట/ పట్టా	1.19	భాస్కర్ రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి (0.07)	
				జర్నాపతి శంకర్ తండ్రి మానీలాల్ (0.12)	1-పైప్‌లైన్
				కందికట్ల మల్లేశం తండ్రి వీరమల్లయ్య (0.17)	
				వేముగంటి విజయ్ తండ్రి బాగయ్య, వేముగంటి రాజయ్య తండ్రి బలయ్య, వేముగంటి రాములు తండ్రి బలయ్య, వేముగంటి బాబు తండ్రి వెంకటయ్య, వేముగంటి హన్మంతు తండ్రి బలయ్య (0.10)	
				గద్దం వెంకట్రాజం తండ్రి మంకయ్య (0.13)	
				గద్దం వెంకట్రాజం తండ్రి మంకయ్య (0.08)	
8	252	మెట్ట/ పట్టా	0.17	కట్టం సంపత్ తండ్రి రామయ్య(0.07)	1-పశువులశాల
				వేముగంటి వెంకటేష్ (0.02)	1-దేవ చెట్లు
				వేముగంటి వెంకటేష్ (0.14)	
9	249	మెట్ట/ పట్టా	0.38	జానోతు లక్ష్మణ్ తండ్రి పంతులు (0.14)	1-జాటి చెట్లు
				అల్లిటి కొండల్ రెడ్డి (0.10)	2-మామిడి చెట్లు, 2-దేవ చెట్లు
				మిషాదస్తుద్ర భూమి (0.33)	
10	268	మెట్ట/ పట్టా	2.00	జంగా వినోద (0.01)	
				బోడ తిరుపతి (1.06)	10-టేకు చెట్లు
11	269	మెట్ట/ పట్టా	0.10	బోడ రమేష్ తండ్రి రాజు (0.10)	
12	266	మెట్ట/ పట్టా	0.19	ఇడుగు శ్రీలత (0.02)	
				బోడ శ్రీనివాస్ తండ్రి రాజు(0.17)	
13	299	మెట్ట/ పట్టా	0.25	ఎదరోయిన శ్రీనివాస్ (0.25)	495-జింధా తిలిస్మాత్ చెట్లు
14	298	మెట్ట/ పట్టా	0.21	బోడ రమేష్ (0.21)	
15	297	మెట్ట/ పట్టా	0.32	జోష్ణ & స్వప్న (0.32)	1-దేవ చెట్లు
16	303	మెట్ట/ పట్టా	0.39	జోష్ణ & స్వప్న (0.04)	
				మామిడి రాజయ్య తండ్రి మల్లయ్య (0.35)	2-పశువుల శాలలు, 2-మామిడి చెట్లు,3-దేవ చెట్లు, 2-జామ చెట్లు,2-జాస్మిన్
17	305	మెట్ట/ పట్టా	0.32	వంగ శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి (0.17)	
				శ్రీత ఇంద్రసేన రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (0.15)	
18	307	మెట్ట/ పట్టా	0.32	శ్రీత ఇంద్రసేన రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (0.17)	8-దేవ చెట్లు, 1-చింత చెట్లు
				గొల్లెన చంద్రమ్మ భర్త మాంజాశ్(0.15)	
19	308	మెట్ట/ పట్టా	1.05	గొల్లెన చంద్రమ్మ భర్త మాంజాశ్(0.39)	
				వంగ రాధిక భర్త భాస్కర్‌రెడ్డి(0.01)	
				వంగ ఎల్లారెడ్డి తండ్రి వెంకటిరెడ్డి (0.03)	
				వంగ శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి (0.02)	
20	311	మెట్ట/ పట్టా	0.33	వంగ శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి (0.25)	30-పామాయిల్ చెట్లు
				వంగా దేవేందర్ రెడ్డి తండ్రి పల్లారెడ్డి (0.0550)	
				వంగ ఎల్లారెడ్డి తండ్రి వెంకటిరెడ్డి (0.0250)	
21	312	మెట్ట/ పట్టా	0.36	వంగ యల్లారెడ్డి తండ్రి వెంకటి రెడ్డి (0.36)	35-మామిడి చెట్లు, 15-టేకు చెట్లు
22	313	మెట్ట/ పట్టా	0.21	వంగ ఎల్లారెడ్డి తండ్రి వెంకటిరెడ్డి (0.14)	
				వంగ జనార్దన్‌రెడ్డి తండ్రి చెల్లారెడ్డి (0.07)	
23	315	మెట్ట/ పట్టా	0.14	వంగ జనార్దన్‌రెడ్డి తండ్రి చెల్లారెడ్డి (0.04)	
				వంగ మహేందర్ రెడ్డి తండ్రి చెల్లారెడ్డి (0.10)	
24	317	మెట్ట/ పట్టా	0.19	గొల్లన్న రాజు తండ్రి నర్సయ్య(0.02)	
				వంగా మహేందర్ రెడ్డి (0.07)	
				గొల్లన్న మీనయ్య తండ్రి లింగయ్య (0.10)	36-మామిడి చెట్లు
25	316	మెట్ట/ పట్టా	0.07	గొల్లన్న మీనయ్య తండ్రి లింగయ్య (0.07)	29-మామిడిచెట్లు, 2-దేవ చెట్లు
26	323	మెట్ట/ పట్టా	1.21	గొల్లన్న మీనయ్య తండ్రి లింగయ్య (0.19)	
				అల్లిటి మాధవరెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (1.02)	1-కొబ్బరి చెట్లు,29 -మామిడిచెట్లు
27	324	మెట్ట/ పట్టా	1.10	శివరాత్రి రాజన్న భర్త వీరయ్య (0.08)	
				గొల్లెన రాజు తండ్రి వీరయ్య(0.11)	
				పొట్లంటి రాజయ్య తండ్రి వెంకటయ్య (0.07)	2-టేకు చెట్లు, 1-మామిడి చెట్లు
				పొట్లంటి అంజన్ తండ్రి వెంకటయ్య (0.14)	3-టేకు చెట్లు, 1-మామిడి చెట్లు

ఇంటి పన్నులు ఇక్కడ పెంచడం కాదు

- దమ్ముంటే పాతబస్తీలో వసూలు చేయండి
- బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ రెండు పార్టీలు ఓవైసీ బ్రదర్స్ మెప్పు కోసం పని చేసే పార్టీలే
- రాణి రుద్రమ రెడ్డి - శ్రీరాములు అందెల

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : రెండో రోజు కొనసాగిన బిజెపి నేతల రిలే నిరాహార దీక్షలు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పనుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీమతి రాణి రుద్రమ రెడ్డి మరియు గంగాపురం వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్జ గారితో కలిసి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాణీ రుద్రమ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఓవైసీ బ్రదర్స్ మెప్పుకోసం పనిచేసే పార్టీలే తప్ప పేద ప్రజల అవసరాలు పట్టించుకునే పార్టీలు కావని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే పాలన కొనసాగిస్తున్నారని, అప్పుల మీద అప్పులు చేస్తూ దాని భారాన్ని పేద ప్రజలపై పన్నుల రూపాన వసూలు చేసి పీడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను మరిచారని అన్నారు. పెంచిన ఇంటి పన్నులను తగ్గించేంతవరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని పేదల పక్షాన పోరాడే భారతీయ జనతా పార్టీ ఎక్కడ వెనుకడుగు వేయదని తెలిపారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి పేద ప్రజల పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం దరఖాస్తులకు ఆహ్వానం

- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 28(ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ పథకం(పి ఎం ఐ ఎస్) పథకానికి ఈనెల మార్చి 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. .ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తుదారులను షార్ట్‌లిస్ట్ చేయడానికి బ్యాకెండ్ బాట్ ఉపయోగించబడుతుందని పాల్గొనే కంపెనీలు వారి అవసరాలు మరియు వ్యక్తి పనితీరు ఆధారంగా వ్యక్తులను అంచనా వేసి ఎంపిక చేస్తాయన్నారు. ఈ వ్యూహం యొక్క లక్ష్యం నిష్పాక్షికమైన మరియు బహిరంగ ఎంపిక విధానాన్ని అందించడం. ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం ద్వారా యువత నిరుద్యోగాన్ని పరిష్కరించడం నెలకు రూ.5,000 (కంపెనీ నుండి రూ.500 ప్రభుత్వం నుండి రూ.4,500) కాల వ్యవధి 12 నెలలు. హైయ్యర్ సెకండరీ (12వ తరగతి), ITI సర్టిఫికేట్, పాలిటెక్నిక్ డిప్లొమా, లేదా బ్యాచిలర్ డిగ్రీ (బిఏ, బి ఎస్ సి, బీకాం, బీసీఏ, బీ ఫార్మా కలిగి ఉండి వయసు 21-24 సంవత్సరాలు (దరఖాస్తు చివరి తేదీ నాటికి) అభ్యర్థులు ఆరువులు అన్నారు. వెబ్ సైట్: pminternship.mca.gov.in లోకి వెళ్లి అభ్యర్థులు నమోదుచేసుకోవాలని సూచించారు. యాదృచ్ఛిక ఖర్చులకు రూ.6,000 వన్-టైమ్ సహాయం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన తోపాటు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ ఉంటుందని ప్రకటనలో ప్రకృతి పేర్కొన్నారు.

ముళ్ళ పొదలు తొలగింపు

- పలు మూల మలుపుల వద్ద ముళ్ళ పొదలు
- ప్రమాదాలకు ఆస్కారం - ముళ్ళ చెట్లకు ముగింపు
- మూలమలుపులు ప్రమాదాలకు నెలవుగా
- ప్రమాదకరంగా ప్రయాణం
- పొదల చెట్లకు చెల్లు ప్రమాదాలు కొంతవరకు నిల్లు
- నవ నిర్మాణ్ సొసైటీ సామాజిక చొరవ
- సోనాల నవనిర్మాణ సొసైటీ మీకు లేదు ఏది సాటి
- సామాజిక సేవకు శభాష్ అంటున్న జనాలు

బోథ్, మార్చి 28 (ప్రజా జ్యోతి) : సోనాల మండల కేంద్రం నుంచి టివిటి,జీడిపల్లె మీదుగా బోథ్ వెళ్లే దారిలో పలు చోట్ల మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి.రహదారికి ఇరువైపులా చెట్లకొమ్మలు,గుబురు పొదలు పెరగటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని గమనించిన నవ నిర్మాణ్ సొసైటీ సభ్యులు శుక్రవారం మూల మలుపులవద్ద ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలు, గుబురు పొదలను తొలగించారు. ముఖ్యంగా మానవత దృక్పథంతో ఆలోచించి కొంతవరకైనా ప్రమాదాలను నివారించాలని సదుద్దేశంతో వారు చేపట్టిన చర్య అభినందించదగ్గ విషయమని వాహనదారులు పేర్కొన్నారు. ఎటువంటి సామాజిక స్పృహ సేవతో నవనిర్మాణ సొసైటీ ముందుకు సాగడం గొప్ప విషయమని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఉపాధ్యాయులు రడాపు మధుసూధన్, సొసైటీ అధ్యక్షులు కోస్మెట్ శుద్ధోధన్, మునిగెల శ్రీధర్, నాగరాజు, జంగు పాల్గొన్నారు.

ప్రతి మండలంలో సివిల్ రైట్ డే తప్పకుండా చేపట్టాలి

- అంబేద్కర్ భవనాల నిర్మాణం జరగాలి..
- భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్

వాంకిడి, మార్చ్ 28 ప్రజా జ్యోతి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే ను నిర్వహించడ లేదని, ప్రతి నెల 30న తప్పకుండా నిర్వ హించాలని, అందులో మండల స్థాయి అధికారులందరూ పాల్గొనే విధంగా చారలు తీసుకోవాలని,అదేవిధంగా ప్రతి మండలంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కోరినట్లు జిల్లా ఎస్సి ఎస్టి కమిషన్ డివిఎంసి సభ్యులు,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులను కలిసి షాల్వ, బొకేతో సన్మానించి వినతి పత్రం అందేచేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో జరిగే ఎస్సీ, ఎస్టీ కేసులను డీవీఎంసీ సభ్యులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా ఇలాంటి కేసుల్లో పోలిస్ స్టేషన్ బెల్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన పర్గొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు లు జారగకుండ ఎస్సీ,ఎస్టీ వాడలల్లో కాకుండా ఇతరులు నివాసం ఉంటున్న వాడల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కేశవ్ రావు మాదిగ, గోపాల్ నాయక్, గణేష్, వెంకటేష్, గంగుబాయిలు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులను సన్మానించిన బిజెపి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి

బెల్లంపల్లి, మార్చి 28(ప్రజాజ్యోతి : భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన అంకం శివ, వైస్ ప్రెసిడెంట్ గజం అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి సిరిపల్లి సునీల్ కుమార్ కార్యనిర్వాహక సభ్యులు అడ్డూరి ప్రతాప్ లను సన్మానించిన అనంతరం ప్రధాన కార్యదర్శి చేను రవిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారుమాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు వచ్చినప్పటికీ ఏ ఒక్క అపరాధికి శిక్ష పడకుండా కాపాడుతున్నటువంటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సమాజంలో న్యాయవాదులకు ఉన్నటువంటి ప్రత్యేక బాధ్యతలు గుర్తు చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదులు సమాజం లో ఒక కీలక పాత్ర పోషిస్తారు, న్యాయం, సమానత్వం, చట్టబద్ధమైన పాలనను నిర్ధారించడంలో సహాయపడతారు. న్యాయవాదుల ప్రాముఖ్యతను మరింతగా వివరిస్తూ న్యాయం సమానత్వం న్యాయవాదులు ప్రతి ఒక్కరికీ చట్టం ముందు సమానంగా ఉండాలని న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు జిదుల రాములు, బెల్లంపల్లి నియోజక వర్గస్థాయి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, ఎస్సీ మోర్చ కార్యదర్శి కళ్ళేపల్లి నవీన్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, భూత్ అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్, గౌడ్ షేక్ బాబా, కోదాటి కళావతి, చింతకింది లావణ్య, తోటపల్లి ఓం సాయి, గాదే సూర్య తేజ, కునిరాజుల అరవింద్, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- కఠిన ఖచ్చితమైన నియమాలతో ఉపవాసం
- రోజంతా ఎటువంటి అన్నపానీయాలు లేకుండా
- ఆచరించడం అభినందించాల్సిన విషయం
- పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
- మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందులు
- అన్ని మతాల సారం ఒక్కటే
- మంచి మానవత్వం మనుషులంతా సోదర భావంతో మెలగాలని
- బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్

బోథ్, మార్చి 28 (ప్రజా జ్యోతి) : బోథ్ మండల కేంద్రం లోని జామ మస్జీద్ లో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ పార్టీకి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలకు, యువకులకు ఖజుర్ తినిపిస్తూ రోజాని విరమింప చేశారు.

తదనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అంత ముస్లిం సోదరులందరు ఆహారం తీసుకో కుండా దాదాపు 15 గంటలు కనీసం నీరు కూడా తాగకుండా రోజా చేపడతారని రంజాన్ సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ, గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి): పవిత్ర రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో సీనియర్ నాయకులు సల్లావుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినంను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదే విధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి ప్రతీక, అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణక టాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి,సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సల్లావుద్దీన్, ఇమ్రాన్ కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.

నిరసన తెలిపిన జమాతే ఇస్లాం హింద్..

మందమర్రి, మార్చి 28 ప్రజాజ్యోతి : మందమర్రి పట్టణం లోని రెండవ జోన్ మజీద్ కేంద్రంగా శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం నడుచుకుంటుందని అన్నారు. తమ పవిత్ర స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని పార్లమెంట్ వేదికగా బిల్లు ప్రతిపాదన చేయడం జరుగుతుందని అన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యతిరేకి స్తోందని తెలుపుతూ అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ శాంతియత గళం వినిపిస్తున్నటల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షరీఫ్, యాకూబ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో కరెంటు ఇబ్బందులు..

- పది నిమిషాలకు ఒకసారి... కరెంట్ కట్ కట్...

వాంకిడి, మార్చ్ 28(ప్రజా జ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మండల కేంద్రంలోని వివిధ వాడాలో పది నిమిషాలకు ఒకసారి కరెంట్ సప్లై ఆగిపోవడంతో, గ్రామ ప్రజలు వేసవికాలంలో తీవ్ర ఇబ్బం దిని పాల్పడుతున్నారు, విద్యుత్ అధికారులకు పదేపదే చరవాణి ద్వారా తెలియజేసిన, పట్టించుకునే నాధుడు, లేడు, ఒక వైపు పదో తరగతి పరీక్షలు, తదనంతరం మీ సేవలో కరెంట్ కట్‌లతో రెవెన్యూ కార్యాలయం నుండి మీ సేవలు వరకు ప్రజల తిరుగుతూ తిరుగుతూ. అలసి పోతున్నారు, మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో ఇలాంటి పరిస్థితి ఉంటే, మండలంలోని 28 గ్రామపంచాయతీ పరిస్థితుల్లో ఎలా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ సిబ్బంది మేల్కొల్వాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

రంజాన్ తొఫా పంపిణీ..

మందమర్రి, మార్చి 28 ప్రజాజ్యోతి : మందమర్రి ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణ సిఐ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా నిరుపేదలకు శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరు కలిసి మెలిసి ఉండే రంగుల హరివిల్లు కోల్ బెల్ట్ ప్రాంతం అని అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో నిరుపేదలకు తొఫా అందించిన ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులను అలాగే స్వచ్ఛంద సంస్థకు సహకరించిన దాత దాడి రాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గండ్ల సంజీవ్ ,మండల అధ్యక్షుడు సకినాల శంకర్, జవిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎండి ఇసాక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాదించిన చామన్ పెల్లి అమ్మాయి ఎన్.టి.లావణ్య

లక్ష్మణ చాంద, మార్చి 28 (ప్రజా జ్యోతి) : న్యాయ వ్యవస్థలో తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నతమైనది హైకోర్టు. అలాంటి హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో పోటి చేసి మహిళా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా విజయం సాధించిన మండలంలోని చామన్ పెల్లి గ్రామానికి చెందిన కూమారి; ఎన్. టి.లావణ్య. శుక్రవారం సాయంత్రం వెల్లడించిన పలితాలలో లావణ్య విజయం సాదించినట్లు తెలంగాణ హైకోర్ట్ అసోసియేషన్ ఎన్నికల కమిటి తెలిపింది.ఎం.ఎ. ఎల్ ఎల్ బి పూర్తి చేసిన ఎన్. టి.లావణ్య ప్రస్తుతం తెలంగాణ హైకోర్ట్ లో న్యాయవాదిగా పని చేస్తుంది. చిన్న వయస్సులోనే అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేసి విజయం సాదించిన లావణ్య ను తోటి లాయర్లు, కుటుంబ సబ్యులు,గ్రామస్తులు, ఆత్మీయులు,స్నేహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తి బైండోవర్...

మందమర్రి, మార్చి 28 ప్రజాజ్యోతి : మందమర్రి గుడుంబా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తిని శుక్రవారం తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన మందమర్రి పోలీసులు. పట్టణంలోని దొర్ల బంగ్లా ప్రాంతంలో మానుపాటి సంపత్ సారాయి అమ్ముతుండగా ఎఎస్ఐ మాజీద్ ఇతర సిబ్బందికి పట్టుబడినట్లు సంపత్ వద్ద రెండు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

పభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బాటని విస్తృత ఉపన్యాసం

- హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. జగ్ పాల్
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ హర్షం

బెల్లంపల్లి, మార్చి 28(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం బాటనీ విస్తృత ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. బాటనీ అధ్యాపకులు దుర్గం తిరుపతి, ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె జగ్ పాల్ హాజరయ్యారు. జీవ సాంకేతిక శాస్త్రం బయోటెక్నాలజీ అనే అంశంపై బాటనీ విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం ఇచ్చారు. దీనికి సంబంధించి అనేక విషయాలు విద్యార్థులతో చర్చించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మరియు అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ వృక్ష శాస్త్ర విభాగ అధిపతి దుర్గం తిరుపతి బాటని అధ్యాపకురాలు పిట్టల సంధ్య , అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చ్ 28: గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గద్వాల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ సరిత తిరుపత య్య, సీఎం రిలీఫ్ ఫండ్ యొక్క పేర్లు,విజయలక్ష్మి 15,000/-శేఖర్ 19500/-నందిని 12,000/-నాగేష్ బాబు 60000/-అనిత 21000/-మొత్తం 1,27,500/-రూపాయల చెక్కులను సరిత చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్,రైతు భరోసా,రైతు బీమా పథకాలతో బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పులిపాటి వెంకటేష్, టిఎన్ఆర్ జగదీష్, పటేల్ శ్రీనివాసులు,పెదొడ్డి రామకృష్ణ, దడవాయి నర్సింహులు, పాల్వాయి అయ్యప్ప, జమ్మిచేడు రాము, ఎల్కూర్ నర్సింహులు, గుర్రంగడ్డ కుర్మన్న, ఈశ్వర్, డి.ఆర్.ముని, రవి తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన వెంకటేష్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 28: అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం కారుపాకుల గ్రామంలో ఎన్ఆర్ జిఎస్ నుండి 5 లక్షల సీసీ రోడ్డు వర్క్ రాగా భూమి పూజ చేసి సి సి రోడ్డు పనులు ప్రారంభించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరికలు

నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి: డాక్టర్ మణికంఠ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి): నారాయణ పేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో కృష్ణ మండలం నాయకులు హన్మంతు ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ సమక్షంలో 20 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ, హన్మంతు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి హిందూపూర్ గ్రామం నుంచి యువకులు జనసేన పార్టీకి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని,జనసేన పార్టీ స్థానిక ప్రజల యొక్క వివిధ సమస్యలపైన పోరాటాలు చేస్తూ పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కారం చూపే విధంగా ప్రజలకి మీ ద్వారా నమ్మకం, భరోసా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామన్న గౌడ్,బాల్ రెడ్డి,మహేష్, రెడ్డి, అరవింద్, మహేష్,హుస్సేన్,సురేష్, వీరేష్, బస్వరాజ్, అంజి,హన్మంత్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం హాజరైన
మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 28: గద్వాల నియోజకవర్గం గద్వాల కేంద్రంలో బీరెల్లి చౌరస్తా నందు ఎస్విఎస్ ఫంక్షన్ హాల్ లో జోగులాంబ గద్వాల జిల్లా సిహెచ్ఓ.డివై డీఎంహెచ్ ఓ ఆఫీసర్ యం.రామకృష్ణ ఆహ్వాన మేరకు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బాస్ హనుమంత నాయుడు పాల్గొని రామకృష్ణకు పూల బొక్కే ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్,శ్రీరాములు,ముని మౌర్య,చిన్న,కామేష్, అంజి మరియు తదితరులు ఉన్నారు.

రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత కక్ష

- రైతులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించిన బాసు హనుమంతు నాయుడు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎండాకాలంలో కూడా కాలువలు కళకళలాడేటివి
- నేడు అదే కాలువలు ఎండిపోయాయి

గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 28: గద్వాల నియోజకవర్గంలో పంటలు ఎండి పోతున్నాయని, రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు పంటలను పరిశీలించిన అనంతరం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున కొత్తపల్లి గ్రామంలోఎండిపోయిన వరి పంట పొలాలను బైక్ పై వెళ్ళి రైతులతో కలిసి పరిశీలించారు బాసు హనుమంతు నాయుడుతో రైతులు తమ బాధను చెప్పుకొచ్చారు,వరి పొలానికి అప్పు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టామని,నీళ్ళు లేక పంట మొత్తం ఎండిపోయిందని బోరున విలపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో సాగునీటి కాలువలు జలాలతో కళకళలాడాయని,నేడు అవే కాలువలు నీళ్లు లేక వెలవెలబోతున్నయని బాసు హనుమంతు నాయుడు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో కాలువలు ఎడారిగా మారాయని, నీరు లేకనే నియోజకవర్గంలో పొలాలు ఎండిపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు,భుత్వానికి పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించలేకపోతుందని మండిపడ్డారు.వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్ ఈ స్పందించి,కాలువలకు నీరు వచ్చే విధంగా కృషిచేసి, మిగతా పంటను కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోనేష్, డి.శేఖర్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, తిరుమలేష్, జీ, వెంకటేశ్వర్ రెడ్డి, ముని మౌర్య, చిన్న, టీ, వెంకటేశ్వర్రెడ్డి, వెంకటేష్, నరసింహులు, కె,ఈశ్వరన్న, బెల్లం రమణ, ఆంజనేయులు, అనిల్, హనుమన్న,మహిళా రైతులు, చేన్నమ్మ, రాములమ్మ, పార్టీనాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అయిజ మండల కేంద్రానికి అగ్ని మాపక కేంద్రం మంజూరు చేయాలి

- తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 28: ఐజా మండల కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఐజ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తీర్ణము మరియు జనాభాపరంగా పెద్ద మండలం అయిజ మండలం,గద్వాల జిల్లాలో రెండవ పెద్ద పట్టణం ఐజా పట్టణ సమీపంలో 20 కిలోమీటర్ల పరిధిలో సుమారు 60 గ్రామాలు ఉన్నాయి గద్వాల జిల్లాలో ప్రస్తుతం రెండు అగ్నిమాప కేంద్రాలు ఒకటి గద్వాల్ లో,రెండు అలంపూర్ ఎక్స్ రోడ్లో ఉన్నాయి.అయితే అయిజ మండల కేంద్రం నుండి గద్వాల కి 32 కిలోమీటర్లు మరియు అలంపూర్ చౌరస్తా 40 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అయిజ మండలానికి చేరుకోవడానికి సుమారు గంట సమయం పడుతుంది.అయిజ మండలంలో గ్రామాలైన సిందనూరు వంటి గ్రామాలకు వెళ్ళడానికి ఇంకా ఎక్కువ సమయం పడుతుంది.ఈ సమయంలోనే జరగవలసిన ఆస్తి ప్రాణా నష్టాలు జరుగుతున్నాయి ఇటీవల అయిజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో పశువుల దొడ్లు అగ్ని ప్రమాదం గురై కాలిపోవడం జరిగింది. అయిజ పట్టణంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే బాగుంటది కావున అయిజ పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ప్రధానంగా అయిజ గట్టు వడ్డేపల్లి రాజోలి మండలాల్లోని అయిజ సమీప గ్రామాల్లోని ప్రజలకు మేలు జరుగుతుందని,భావిస్తూ అయిజ పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ ఐజ మండల నాయకులు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్,వెంకటాపురం మహేష్,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,నాగరాజు స్వామి, రామకృష్ణ కుటుకునూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాహం తీర్చని చలివేంద్రాలు

- రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి

నర్వ మార్చి 28 ప్రజా జ్యోతి రోజు రోజుకు ఎండలు మండి పోతున్నాయి.ఇంటి గడప దాటి పోవాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. తప్పనిసరిగా బయటకు వెళ్ళాలి అంటే ఉదయం 10 గంటల లోపు పనులన్నీ చేసుకుని ఇంటి పట్టున సేదతిరుతున్నారు. విద్యార్థిని విద్యార్థులకుపరీక్షల కాలం, ఉద్యోగస్తులకు తప్పని పరిస్థితి, వేసవి తాపాన్ని తట్టుకునేందుకు నర్వ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక నర్వ ఎంపిడిఓ కార్యాలయం గేటు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. అధికారులు ఏర్పాటు చేసిన రోజు ఫొటోలకి పోజులు ఇచ్చేందుకు ఆర్భాటాలు చేసి మరుసటి రోజే మరిచి పోయారని ప్రయాణికులు రాయికోడ్ గ్రామానికి చెందిన యండి ఘని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మండుటెండలో దాహం తీర్చుకోవడానికి గుక్కెడు మంచినీళ్లు అందించలేని అధికారులు ప్రజలకు సేవ చేస్తున్నట్లు గ్రామాల్లో అక్కడక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపు కొన్నారని,చూద్దామన్న కనీసం త్రాగు నీటి కుండలలో నీళ్లు లేని పరిస్థితి ఉందన్నారు. దీంతో చలి వెంద్రానికి వచ్చే ప్రజలు పక్కన ఉన్న శాపులో 20 రూపాయలు చెల్లించి లీటర్ వాటర్ బాటిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారుల ముందు చూపు లేని కారణంగా ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులు దాహం దాహం అంటూ తల్లాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి గ్రామ ప్రజలకు తాగునీరు అందేవిధంగా చూడాలని కోరుతున్నారు.

హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర గోడ పత్రికలు విడుదల

- విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 28 (ప్రజా జ్యోతి): నారాయణ పేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ రామ గ్రామోత్సవాలు నిర్వహిద్దాం శ్రీరామ గ్రామోత్సవ గోడపత్రిక విడుదలసమస్త హిందూ బంధువులకు విశ్వ వసు ఉగాది నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉగాది రోజున ప్రతి ఒక్క హిందువుల ఆలయాల పైన గ్రామ దేవత మందిరాల పైన ప్రతి ఒక్కరి ఇంటి పైన వాణిజ్య సముదాయాల పైన మన వాహనాల పైన కాషాయ ధ్వజం ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. విశ్వ వసు ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉగాది అంటే కొత్తదనానికి నాంది ప్రకృతిలో సంభవించే మార్పులు కనుగుణంగా మన పండుగలు నిర్వహించుకుంటాం అదేవిధంగా ఉగాదిని పురస్కరించుకొని శ్రీరామనవమి హనుమాన్ జయంతి వరకు మన గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహిద్దాం. శ్రీరామనవమి సందర్భంగా గ్రామ గ్రామాన శ్రీ రామ కళ్యాణం యువకులు కోలాటం భజన సంకీర్తన బ్రెక్యాలీలు చేసుకుంటూ కళ్యాణం సమయానికి అక్కడికి చేరుకోవాలి హనుమాన్ విజయోత్సవ సందర్భంగా వీర హనుమాన్ విజయోత్సవ శోభ యాత్ర శోభాయాత్రలు నిర్వహించుకుందామన్నారు. శ్రీరామ గ్రామోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క హిందువు రాజకీయ క్షేత్రాలకతీతంగా శ్రీరామ నవమి కళ్యాణం వీర హనుమాన్ విజయాతులలో భాగంగా తమ తమ స్థాయిని బట్టి తోచిన సాయం చేయగలరని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కోరడమైనది కృష్ణ మండలం సమన్వయకర్తలు కే.సత్యనారాయణ గౌడ్ 8019249123 మనివర్ధన్ రెడ్డి 9912785097 చక్రి 9989014602, మక్తల్ మండలం సమన్వయకర్తలు భీమ్ రెడ్డి 9966703040 మాదారం ఆశప్ప 8897173633 రాహుల్ 8520026647, మాగనూరు మండలం సమన్వయకర్తలు భాస్కర్ రెడ్డి 9705745326 భీమేష్ 9182689206 వంశీ 8374282808 సంప్రదించగలరు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాసపత్రిక కన్వీనర్ హనుమంతు,నారాయణపేట జిల్లా సహకార దర్శి భాస్కర్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు ఆశప్ప, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సహ సంయోజక్ మూర్తి,ప్రఖండ సప్తాయిక్ మిలన్ సంయోజక్ నాగరాజ్, సురక్ష ప్రముక్ అక్షయ్, మండల సురక్ష ప్రముఖ నాగరాజ్, మండల బలో పాసన సంయోజక్ కర్నే లింగప్ప, మండల గోరక్ష ప్రముక్ శ్రీను, నగర సాహ సంయోజక్ అంజి ,క్రిస్టల్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని శ్రీకాంత్ గౌడ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్ తైబజారుకు వేలం పాట

- మద్దూర్ అంగడి సంత వేలం

రూ.16,28,432, పశువుల సంత వేలం రూ.20,31,265

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి28: నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ లో పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రైతు వేదికలో జరిగిన తైబజార్ మరియు పశువుల సంత వేలంపాట నిర్వహించారు.తైబజార్ వేలం పాటలో 22 మంది పశువుల సంతకు 20 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు.రైతు వేదికలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో తైబజార్ సంత (పల్లెగడ్డ)జీడి.వెంకట్రాములు,రూ.16,28,432 మరియు పశువుల సంత(మద్దూర్)బండి నాగేందర్ గౌడ్,రూ.20,31,265 గాను వేలంపాటను దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి
అక్రిడిటేషన్ అందేలా కృషి చేస్తాం

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్
- ప్రతి ఒక్క జర్నలిస్టుకు యూనియన్ అండగా ఉంటుంది.
- జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత వనపర్తి జిల్లాదే
- యూనియన్ ఏ పార్టీకి అనుబంధం కాదు.. ఏ పార్టీకి వ్యతిరేకం కాదు
- జర్నలిస్టు ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదు.
- జిల్లా కేంద్రంలో భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

వనపర్తి టౌన్, మార్చి 28 (ప్రజా జ్యోతి): అర్హులైన జర్నలిస్టుల అందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మన్యం, అరుణ్ రాజ్, కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తిలో ఉంటూ నిజమైన వార్త కథనాలను రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటున్న వారందరికీ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రిడిటేషన్ జీవో అప్రాజస్వామికంగా ఉందని కొందరు కోర్టును ఆశ్రయించడం వల్ల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ సమావేశమై కొత్త నియమ నిబంధనలు రూపొందించి ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వర్క్ చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్, అదేవిధంగా హెల్త్ మినిస్టర్ లను కలిసి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు (జె హెచ్ ఎస్)మంజూరు చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించిన విషయాన్ని మధు గౌడ్ గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత కూడా వనపర్తి జిల్లాకే దక్కిందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడమే కాకుండా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఐజేయు యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, అలాగే వ్యతిరేకం కూడా కాదన్నారు. నిజాలను నిర్భయంగా వార్త కథనాలు రాయడం తప్పు కాదు కానీ, వార్తలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, తాజాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావడం యూనియన్ పై ఉన్న నమ్మకాన్ని మరింత చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటుచేసిన నిర్వాహకులు లక్ష్మణ్, మన్యం, అరుణ్ రాజ్, కుమార్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, ఉషన్న, పౌర్ణారెడ్డి, శ్రీనివాసరావు, కొంతం ప్రశాంత్, రాజు, భాస్కర్, దినేష్, విజయ్, యాదిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శివ, అంజి, నరసింహ రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్‌టీయు
కార్మిక సంఘం విలీన సభలో రాష్ట్రస్థాయి నూతన కమిటీ ఎన్నిక

- గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జమ్మిచేడు కార్తీక్ ఎన్నిక

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చ్28: నిజమాబాద్ జిల్లాలో ఐఎఫ్టియు విలీన సభలో నూతనంగా కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రగతి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడుగా దాసు, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాబు, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఐఎఫ్టియు అనుబంధం రాష్ట్ర మహాసభల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా వాసుకి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జమ్మిచేడు కార్తీక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పై నిరంతరం పోరాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నేనున్నానని భరోసనిస్తూ తాలుక స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఎదిగిన జమ్మిచేడు కార్తీక్ ని,జోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

చిల్లంచర్ల గ్రామంలో వెటర్నరీ డాక్టరు నీ నియమించాలి

- సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

మరిపెడ, మార్చి 28 (ప్రజాజ్యోతి) : సిపిఎం మరిపెడ మండల బృందం శుక్రవారం చిల్లంచర్ల లో పశువైద్య దావఖానా నూ సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ చిల్లంచర్ల గ్రామంలో పశు వైద్య డాక్టర్ లేక దాదాపు సంవత్సరకాలం అవుతుందని అన్నారు,అందువల్ల గొర్రెల మేకల కాపర్లు,గేదెల కాపర్లు సరైనటువంటి మందులు లెక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు , గ్రామానికి వచ్చిన సిపిఎం బృందం రైతులని నేరుగా అడిగి ఈ సమాచారం తెలుసుకోవడం జరిగింది అని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పశు సంవర్ధక శాఖ, మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి వైద్య అధికారునీ నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు చెన్నబోయిన వెంకన్న,రాంబాబు పగిండ్ల శీను,సారంగం సందు ఉప్పలయ్య,ధనుంజయ్ లక్కీ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

రాయపర్తి మార్చ్ 28 ప్రజాజ్యోతి : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన రాయపర్తి మండల కేంద్రం లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణ కాంత్(29)ఈనెల 25న చేపల వేటకు వెళ్లాడు. ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తప్పి పోయాడని భావించి చుట్టూ ప్రక్కల, బందువుల ఇండ్లలో వెతికారు.శుక్రవారం మండల కేంద్రం శివారులోని రిజర్వాయర్‌కు వచ్చే నీటి కాలువలో కృష్ణకాంత్ డెడ్ బాడీ నీటిపై తేలియాడుతూ కనబడగా చుట్టూ ప్రక్కల రైతులు పూజరి సాగర్, కౌటం ఎల్లాస్వామి వెళ్లి చూడగా చేపల పట్టే వల చుట్టుకొని చనిపోయి ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు చూసి కన్నీటి పర్యంతమయ్యారు.మృతుని తల్లి పిల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనా మాకు తరలించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

లౌకిక వాదం మన జన్మ హక్కు

- మత సమరస్యానికి ప్రతీక ఇఫ్తార్ - హిందూ ముస్లిం భాయ్ భాయ్
- ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్

నర్సంపేట/మార్చి 28/ప్రజాజ్యోతి : నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో తాజ్ కుర్సీదా మసీదులో ప్రార్థనలు చేసి, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఇచ్చిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్. పండ్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో లౌకిక దేశమని లౌకికవాదం మన జన్మ హక్కు అని, హిందూ ముస్లిం భాయి భాయి గా కలిసి ఉండాలని ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు, అల్లాదయ ప్రజలందరి పైన ఉండి,సుఖ సంతోషాలతో శాంతియుత మార్గంలో ప్రజలంతా కలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండం రతన్ కుమార్, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, 22వ డివిజన్ కార్యదర్శి తోగరు దేవేందర్, జిజుల కార్తీక్, మైనార్టీ నాయకులు ఎండి ఆఫీస్, ఎండి జలీల్, ఎండి అఖిల్ పాషా, ఎండి ఖలీల్, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

గోర్ బోలి(లంబాడ)భాషకు గౌరవం

- తెలంగాణ అసెంబ్లీ చరిత్రత్మక నిర్ణయం
- మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్

మరిపెడ, మార్చి 28 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చర్చి నందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు, వారితోపాటు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాం చంద్రు నాయక్,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. భాష పరిరక్షణలో మరో కీలక ముందడుగు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చరిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం అని అన్నారు.

ఘనంగా రాఘవరెడ్డిపేట మావురాల ఎల్లమ్మ జాతర

టేకుమట్ల మార్చి 28 ప్రజాజ్యోతి : టేకుమట్లమండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలతో, శుక్రవారం మావురాల ఎల్లమ్మ బోనాలతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొంగు బంగారమైన కోరిన కోరికలు తీర్చే ఎల్లమ్మతల్లినిమండలంలోని వివిధగ్రామాల నుండిప్రతి మంగళవారం మొక్కులు చెల్లించుకుంటారని. అలాగే ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి ఎల్లమ్మ తల్లిజాతరజరుగుతుందని గౌడ సంఘం కుల పెద్ద ఇంటి నుండి ఘటం కుండతో బోనాలతో డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో గుడి వద్దకు చేరుకొని పూజారులతో, పంబాల్లోలతో మావురాల ఎల్లమ్మ తల్లికి ఓడి బియ్యం పోసి చీర జాకెట్ సమర్పించి,పట్నాలు వేసి బోనాలు చెల్లించి అమ్మవారికి యాట పోతులతో బలి ఇచ్చి ఎల్లవేళల సుఖసంపదలతో ఆరోగ్యవంతులుగా అష్ట ఐశ్వర్యాలతో పిల్ల పాపలతో చల్లంగా చూడాలని వేడుకున్నారు. మావురాల ఎల్లమ్మ తల్లి దీవెనలు మండలంలోని ప్రజలందరిపై ఆ తల్లి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్ గౌడ్, జాతర కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అన్నారు.

నిర్మాణ పనులు అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శి

- ముడుపులు అందలేదని నిర్మాణ పనులు ఆపుతున్నారు - బాధితుడు మెరుగు రమేష్ ఆరోపణ

ఐనవోలు, మార్చి 28 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా;;అయినవోలు మండలం పంతిని గ్రామంలో నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శి కావాలని ఆటంకాలు సృష్టిస్తూ అభివృద్ధి అడ్డుకుంటున్నారని ఫంక్షన్ హాల్;;బాధితుడు మెరుగు రమేష్ ఆరోపించారు. బాధితులు మెరుగు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం 323. సర్వేనెంబర్. భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని కూడా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు . పంచాయతీ కార్యదర్శి ఫంక్షన్ హాల్ కు కూడా, అనుమతి లేదంటూ నోటీసులు జారీ చేసి కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ అధికారులు, కూడా అధికారులు;;రెవెన్యూ మండల తాసిల్దార్, అగ్నిమాపక అధికారుల పర్మిషన్;;;అనుమతులు తీసుకున్నట్లు చెప్పారు. నిర్మాణంపై పై బ్యాంకులో లోన్ తీసుకున్నట్లు. చెప్పారు పూర్తి డాక్యుమెంట్ లేనట్టయితే లోన్ మంజూరు ఎలా అవుతుంది. కావాలని గ్రామ అధికారి నాపై ఒత్తిడి చేస్తుంది. ఫంక్షన్ హాల్ ప్రాజెక్టుపై 1. పర్సెంట్ కమిషన్ గ్రామ కార్యదర్శి అడుగుతున్నట్లు ఆరోపించారు. కమిషన్ ఇవ్వని కారణంగా నోటీసులు జారీచేసి గ్రామ సిబ్బందితో నిర్మాణ పనులకు ఆటంకాలు కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు బాధితుడు మెరుగు రమేష్ ఆరోపించారు. లెవెల్ వన్, లెవల్ టు మాన్యువల్ గా పర్మిషన్ డాక్యుమెంట్ గ్రామ కార్యదర్శి సబ్మిట్ చేసినప్పటికీ టెక్నికల్;;పర్మిషన్ రావాలి అని కుంటి సాకులు చెబుతూ పనులకు ఆటంక%ళి% కలిగిస్తున్నారని;;అధికారులు ఆఫీసులో టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఆన్లైన్ అనుమతి పత్రాలు ఇవ్వలేకపోయామని మ్యానువల్ గా లేఅవుట్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అనుమతి పత్రాలు జారీ చసిన జిరాక్స్ ప్రజల పత్రిక విలేకరుల సమావేశంలో మెరుగు రమేష్ ఆరోపించారు.

పంతిని;;గ్రామ కార్యదర్శి వివరణ.... పంతిని గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులపై కూడా అధికారులు, ఎంపీడీవో కార్యాలయం నుండి నిర్మాణ పనులు నిలిపివేయాలని పై అధికారులు ఆదేశాలు జారీ చేశారని అందులో భాగంగానే. అధికారుల ఆదేశానుసారం ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. తనకు ఎవరిపై కోపం ద్వేషం లేదని గ్రామ కార్యదర్శి వివరణ ఇచ్చారు.

పేదల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

- ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి
- పేదల దీక్షలను ఉద్దేశించి ప్రసంగించిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, మార్చి 28 ప్రజాజ్యోతి : ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎం ఎస్ పి, డి బి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిసెవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు చేరుకున్న సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరానికి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించగా ఈ దీక్షలలో పేదలు జిల్లా కలెక్టర్ శ్రీమతి శారదా దేవి ఫోటోతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి లత రవి విమల విజయ సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ రామకృష్ణ నాగలక్ష్మి రాజు రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లి కృష్ణ కాంత్ కుటుంబానికి 15 వేల ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్. ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, మార్చి 28, ప్రజాజ్యోతి : ప్రమాదవశాత్తు నీటి కాలువలో పడి పిల్లి కృష్ణ కాంత్ (29)శుక్రవారం మృతి చెందగా రాయపర్తి మండల కేంద్రానికి పిల్లి కృష్ణకాంత్ కుటుంబ సభ్యులను ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆఫీస్ బాయ్ పిల్లి కృష్ణ కాంత్ శుక్రవారం ప్రమాదవాసత్తు నీటిలో పడి మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, వారి అంతిమ యాత్రలో పాల్గొని దహన సంస్కారానికి 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎస్సార్.అర్.ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి వారి కుటుంబనికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎం.పీ.టీ.సీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు చందు సతీష్, కిషోర్, పూస కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

- తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి - దుద్దిల్ల శ్రీను బాబు

మహాముత్తారం, మార్చి 28. ప్రజాజ్యోతి : ఏఐసీసీ మరియు టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రములో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి దుద్దిల్ల శ్రీను బాబులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి దుద్దిల్ల శ్రీను బాబులు మాట్లాడుతు మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని సూచించారు. ఈమూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" మంథని వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు పక్కల సదవలి ప్రచార జాయింట్ కన్వీనర్ ఇనుగొండ వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు మాజీ జడ్పీటిసి లింగమళ్ళ శారద దుర్గయ్య పిసిసి మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య యూత్ అధ్యక్షుడు వంశీ రాజ్ మాజీ పిఎసిఎస్ చర్మెన్ ముక్కెర రాజమల్లు మాజీ కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సభ్యుల పర్యటన

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు

మహాముత్తారం, మార్చి 28 ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్ కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, శ జిల్లా శంకర్ లతో పాటు డైరెక్టర్ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వివిధ జిల్లాలు పర్యటించనున్నారని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు తెలిపారు.ఎస్సీ ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి మధ్యాహ్నం మూడు గంటల వరకు రానున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్,జిల్లా లోని వివిధ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ప్రజలు మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకునన్నారు. జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఎస్సీ ఎస్టీలు ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్తే సమీక్ష సమావేశంలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎలాంటి పురోగతి లేనివారు, భూ సమస్య, రుణాల సమస్య ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు సభ్యుల దృష్టికి తీసుకువెళ్తే సమీక్ష సమావేశంలో చర్చించనున్నారు.ఈ గొప్ప సదవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ దళిత అంబేద్కర్ యువజన సంఘాలు వినియోగించు కోవాల్సిందిగా రామగిరి రాజు కోరారు.

జై గౌడ్ ఉద్యమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా: అజయ్

దేవరుప్పుల, మార్చి 28, (ప్రజాజ్యోతి) : జై గౌడ్ ఉద్యమ సంఘం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన బీసు అజయ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లపల్లి శివరాం గౌడ్ చేతుల మీదుగా నేడు నియామక పత్రాన్ని అందుకున్నారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అని తెలిపారు. వారి నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు, మార్చి 28 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గోపాలగిరి గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాడని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం,గోపాలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, చింతకుంట్ల లక్ష్మణ్, యనమల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు'కు వ్యతిరేకంగా నిరసన

మరిపెడ, మార్చి 28 (ప్రజాజ్యోతి) : వక్ఫ్ సవరణ బిల్లు'ను వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం లో ఉన్న మస్జిద్-ఏ -రహమానియాలో ముస్లింలు శాంతియుత నిరసన చేపట్టారు. మస్జిద్-ఏ -రహమానియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సదర్ సయ్యద్ సర్వర్, యాకుబ్ పాషా, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులుసయ్యద్ లతీఫ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో ఒక్కో బిల్లును ప్రవేశపెడుతోందని విమర్శించారు.దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో ఉన్న వక్ఫ్ బోర్డు భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి వర్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేపట్టిందని దుయ్యబట్టారు.తక్షణం బిల్లును ఉపసంహరించు కోకపోతే దేశంలో లౌకికవాదం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం వర్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అప్సర్, అహ్మద్, బాసిత్ ఖాన్, జాకీర్ హుస్సేన్, అవేజ్, ఘని, అజ్జు, అమీర్ బాబా, నజీమ్, హసేన్, అంజత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో.. ఘనంగా ఇఫ్తార్ విందు..

- రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల
- భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు
- మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్

మరిపెడ, మార్చి 28 (ప్రజాజ్యోతి) : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు అత్యంత కాటోరమైన ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని,అల్లా హ్ దీవెనలు అందరిపై ఉండాలని మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఆకాంక్షించారు.శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని జామా మజీద్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు అందించే ఇఫ్తార్ దావత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు తాసిల్దార్ సైదులతో కలిసి ఖర్జూర,పండ్లతో ఉపవాసదీక్ష విరమింప చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలని, అన్ని మతాలవారు కలిసిమెలిసి పండుగ వాతావరణంలో ఈద్ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో అత్యంత పవిత్రంగా ఉంటూ కఠోరమైన ఉపవాస దీక్షలు చేస్తానన్నారు. ఈ దీక్షలో చేపట్టి అలా దీవెనల కోసం ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి అల్లా ఎల్లవేళలా తోడుంటారని అన్నారు. వచ్చే ఈద్ను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జామా మస్జిద్ మౌలానా బది ఉజ్జమ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చ

కోటమైసమ్మ దేవాలయం హుండీ ఆదాయం -రూ.12లక్షల 12వేల995లు

నిడమనూరు,మార్చి28(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలం ఇండ్లకోటయ్యగూడెం పంచాయితీ పరిధిలోని శ్రీ కోటమైసమ్మ దేవాలయంలోని 4హుండీలను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో తెరిచి లెక్కించారు.ఈసందర్భంగా దేవాదాయ ,ధర్మదాయ శాఖ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ సమక్షంలో లెక్కించారు. ఈసందర్భంగా దేవాలయ

ఈఓ సిరికొండ నవీన్ కుమార్ మాట్లాడుతూ01 సెప్టెంబర్ 2024 నుంచి 28మార్చి 25 వరకు 208 రోజుల వరకు భక్తులు సమర్పించిన కానుకలు లెక్కింపు చేయగా రూ.12లక్షల12వేల995లు వచ్చినట్లు దేవాలయ ఈఓ సిరికొండ నవీన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ పర్యవేక్షణ అధికారి నల్లగొండ .కే.మహేందర్ కుమార్, పరిశీలకులు ఈ. రమేష్ , దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చెవిటి ఆంజనేయులు, సిబ్బంది విఠలేశ్వర్,కె.రాజు, రమణయ్య, యాదయ్య, కొటేశ్, సాయి, సేవాసంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది ఫిజికల్ సైన్స్ పరీక్ష

నాంపల్లి,మార్చి,28(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫిజికల్ సైన్స్ ప్రశాంతంగా జరిగినట్లు నాంపల్లి మండల విద్యాధికారి కె.మల్లికార్జునరావు పేర్కొన్నారు.మండలంలోని ఆదర్శ పాఠశాల ఎగ్జామ్ సెంటర్ లో165మంది విద్యార్థులకు గాను 165 మంది విద్యార్థులు హాజరు కాగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ లో 180 మంది విద్యార్థులకు గాను 179 మంది విద్యార్దులు హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులు ఉన్నారు.

మజీద్ ఏ నూర్ కమిటీ అధ్యక్షుడిగా ఎండి జాన్

తుంగతుర్తి, మార్చి 28, (ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మజీద్ ఏ నూర్ కమిటీని గురువారం రాత్రి ముస్లింలు షబీఏ ఖదర్ సందర్భంగా స్థానిక మసీదులో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా

ఎండి జాన్ (విశ్రాంత ఉపాధ్యాయులు) ఉపాధ్యక్షుడిగా ఎస్కే లాలు. కోశాధికారిగా ఎస్కే అమీర్. జనరల్ సెక్రెటరీగా ఎస్కే నజీర్. ఎండి అబ్దుల్. జాయింట్ సెక్రటరీగా ఎస్కే కరీం. కమిటీ సభ్యులుగా ఎస్కే ఆటలు పీరా. ఎస్.కె మన్సూర్ అలీ. ఎస్ కే యాకూబ్. ఎస్ కే సిద్దిక్. ఎస్కే అజీమ్. మసీద్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎస్ కే భాష. ఎస్కే అటల్ పీర. ఎస్ కే నజీర్ లు మసీద్ మౌజన్ గా ఆ ల్లి సాబ్ ఎన్నికయ్యారు

వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లు కు వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ అమెన్మెంట్ బిల్లు ను ఉపసంహరించుకోవాలి నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి శుక్రవారం నమాజ్ చేసిన ముస్లింలు ప్రార్థన అనంతరం అనంతగిరి రోడ్ లో శాంతియుత నిరసన ప్రదర్శన

కోదాడ టౌన్, మార్చ్ 28 (ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది,ముఫ్తీ అతార్ మౌలానా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని

అన్ని మసీదుల్లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు చేతులకు నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారి పై వందలాది మంది ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లు ను ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులంతా ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సయీమ్ భాయ్, మహిమూద్, మజాహార్, మహమ్మద్ సాబ్, మునీర్, అలీ బాయ్, అబ్బు, ఆసిఫ్, అల్తాఫ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన యువతకు వెలుగులు నింపే రాజీవ్ యువ వికాసం

నిరుద్యోగ యువత అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

వాగ్దానాలే కాదు.. విజయాలు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అభివృద్ధికి నిరంతరం శ్రామికుడిలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్

తుంగతుర్తి, మార్చి 28,(ప్రజా జ్యోతి):
రాజీవ్ యువ వికాస పథకం గ్రామీణ ప్రాంతా నిరుపేదలకు ఓ వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా

నాయకులు సుంకరీ జనార్ధన్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ... యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకురావడం హర్షనీయమన్నారు. నియోజకవర్గ యువతీ యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవడానికి అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. గతంలో వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని తన హయాంలో జిల్లా మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి చేయడానికి నిధులు ఎక్కువ స్థాయిలో తేవడానికి శతవిధాల ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 6 గ్యారంటీ లతో ప్రజలకు మేలు జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే లక్ష్యంని వెల్లడించారు. గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డు పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తూ నిరంతరం తానంటూ ఏదో చేయాలనే తపనతో పాటు అన్నా అంటే నేనున్నా అంటూ భరోసా కల్పిస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులతో సన్నిహితంగా ఉంటూ అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం శ్రామికుడిలా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి 1400 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలలో ఏళ్ల తరబడి నోచుకోని తిమ్మాపురం నుండి సంగేమ్, నూతనకల్ వరకు నూతన డబల్ రోడ్లను వేయడంతో పాటు, సంగేమ్ బంధం వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతండడంతో ఆయా గ్రామాల

ప్రజలు మనసు దోచుకున్నారన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నుండి రావులపల్లి ఎక్స్ రోడ్ తండా వరకు డబల్ రోడ్లు వేస్తూ గ్రామాల రూపురేఖలు మారుస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల్లో ప్రభుత్వ సహకారంతో ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులనే అధిక సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు.

తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

ఆత్మ రక్షణకు తైక్వాండో దోహదపడుతుంది

తైక్వాండో విజేతలను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు

నాంపల్లి,మార్చి,28(ప్రజా జ్యోతి):
ఆత్మ రక్షణకు,శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు

విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.ఈ నెల 23వ తేదీ ఆదివారం నాడు చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో సాత్విక, అకిరా నందన్, విగ్నేష్, శ్రీమాన్, అభిలాష్, దేవ వర్షిని, సాయితేజ, చంద్ర దీపక్ స్వర్ణ పతకాలు, అక్షర, ఓలివ్ శ్రేష్ట, రుషిక, మనోజ్, శివప్రసాద్, లిత్విక్, మోహన్ లు రజత పతకములు, సంతోష్, సాత్విక్, ఆంజనేయులు, రాజు, యాదగిరి, చంద్రేశ్వర్, ఆదిత్య, ప్రణవ్, గణేష్ రిత్విక్ రెడ్డి, వినయ్ తేజ, వరుణ్ తేజ్, మన్విత కాంస్య పతకాలను సాధించారు. వీరిని శుక్రవారం నాడు గాంధీజీ జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు.
తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి డిగ్రీ , పిజీ కళాశాల,కు చెందిన అప్లైడ్ న్యూట్రిషన్, విద్యార్థుల క్షేత్ర పర్యటన

భువనగిరి,మార్చ్ 28(ప్రజాజ్యోతి)
స్థానిక,జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల 6 వ సెమిస్టర్ అప్లైడ్, న్యూట్రిషన్,ఏ జెడ్ సి విద్యార్థులు తమ కోర్సులో భాగంగా, యూనివర్సిటీ కి సమర్పించాల్సిన ప్రాజెక్ట్ రిపోర్ట్ కు సంబంధించి ప్రతి సంవత్సరం నిర్వహించే క్షేత్ర పర్యటనల కొరకు,స్థానిక జీనియస్

హై స్కూల్ ను సందర్శించడం జరిగింది. అక్కడి,ప్రైమరీ సెక్షన్ విద్యార్థుల ఆహారపు అలవాట్లను తెలుసుకొని వారికి వివిధ ఆహార పదార్థాల పోషక విలువలను, విటమిన్, జింక్ ,ఐరన్,ఫైబర్ సమృద్ధిగా ఉన్న పదార్థాల పట్ల అవగాహన కల్పించారు. %హ%ఒక నిర్దిష్టమైన డైట్ ప్లాన్ ను పాటించి ఆరోగ్యంగా ఎలా ఉండ గలమో,వివరించారు. అదేవిధంగా స్కూల్ అధ్యాపకులకు ప్రత్యేకించి నేటి తరం ఆహారపు అలవాట్లను ఉద్దేశించి వాటిని వివరిస్తూ తద్వారా వచ్చే వివిధ ఆరోగ్య రుగ్మతలయిన థైరాయిడ్, డయాబెటిస్,బిపి,అల్సర్ మొదలగున వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాగృతి విద్య సంస్థ ల చైర్మన్ డా, బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అప్లైడ్ న్యూట్రిషన్,విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ క్షేత్ర పర్యటన ద్వారా సంగ్ర హించిన సమాచారాన్ని విద్యార్థులు ప్రాజెక్ట్ డాక్యుమెంట్ రూపంలో యూనివర్సిటీ కి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనకు సహకరించిన జీనియస్ హై స్కూల్ యాజమాన్యానికి జాగృతి కళాశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్లై న్యూట్రిషన్ అధ్యాపకులు సాయిరాం విద్యార్థినీ విద్యార్థులతో వివిధ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను విద్యార్థులచే ప్రత్యేకంగా తయారు చేయించి విద్యార్థులందరికీ పంపిణీ చేసారు.ఈ క్షేత్ర పర్యటన లో విద్యార్థినీ,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం

క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది
కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్ ,మార్చి 28 (ప్రజాజ్యోతి):
బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో

మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపర్డెంట్ దశరథ, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా బొల్లు ప్రసాద్

కోదాడ టౌన్ ,మార్చి 28 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా తమ్మరకు చెందిన బొల్లు ప్రసాద్ నియామకమయ్యారు. ఈనెల 25, 26,27 తేదీలలో నిజామాబాద్ లో జరిగిన రాష్ట్ర మూడవ మహాసభలలో రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మ, అధ్యక్షులు భాగం హేమంతరావు లు బొల్లు ప్రసాద్ ను నియమించారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను చేసిన పోరాటానికి గుర్తించి

తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మ, అధ్యక్షులు భాగం హేమంతరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 28. ఇస్రోజివాడి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారి తరఫున పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలో గల పశువులకి వైద్యులు రవికిరణ్ , అనిల్ రెడ్డి మరియు గోపాలమిత్రాలు కలిసి చికిత్యా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు వారి యొక్క పశువులకు చికిత్స జరిపించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ధర్మగౌని లక్ష్మీరాజాగౌడ్ , వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ రావు, వలిప్పెట్టి లక్ష్మీరాజామ్, దోమకొండ శ్రీనివాస్, మక్బుల్, నాగారపు రాజలింగం, గ్రేడ్ 3 సెక్రటరీ దర్శింగ్ , మార్కెట్ కమిటీ సిబ్బంది పశు వైద్యాధికారులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

క్యాన్సర్ బాధితుడిసకాలంలో రక్తం అందజేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర

– చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి అశోక్ (30) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండడం తో ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సుభాష్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తరఫున అభినందనలు తెలియజేశారు.

బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ ధర్నా

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 28. బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్ కు న్యాయం జరగాలి. నస్రుల్లాబాద్ సూపర్వైజర్ వాణి మేడం దౌర్జన్యాలకు బొమ్మన్ దేవుపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ అంగన్వాడి సెంటర్లో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. ఈ విషయమై ప్రాజెక్టు పరిధిలోని ప్రతి గ్రామ అంగన్వాడీ టీచర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి అంగన్వాడీ టీచర్ సువర్ణ కి న్యాయం కావాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ న్యాయ విచారణ జరిపించి కచ్చితంగా న్యాయం చేస్తాం ఏ టీచర్ కూడా ఆత్మహత్యాయత్నం చేయకూడదని అంగన్వాడీ టీచర్లందరినీ సూచించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు సురేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఖలీల్. మాట్లాడుతూ ఏ టీచర్ కూడా ఇలాంటి ఆత్మహత్యయత్నం చేయరాదని ప్రతి టీచర్ కి విజ్ఞప్తి చేస్తూ ఇప్పటికైనా అధికారుల ఒత్తిడి దౌర్జన్యాలు ఆపాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు వాణి సూపర్వైజర్ని ప్రాజెక్టు నుండి బదిలీ చేయాలని సబ్ కలెక్టర్ కి సిఐటియు నాయకులు విజ్ఞప్తి చేస్తూ అంగన్వాడీ టీచర్లకు వీరి దగ్గర ఉన్న పాత ఫోన్ లను తీసుకొని పెద్దయి ఫోన్లు ట్యాబులు 5 జిబి రామ్ ఫోన్లను తక్షణమే అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

నీటి సమస్యకు పరిష్కారం చూపని అధికారులు

– చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శి
– త్రాగునీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేస్తున్న గ్రామస్థులు

సదాశివ నగర్ మార్చి 28(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో త్రాగునీటి కొరతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో నీరు కావాలంటే గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బోరు వద్ద నుండి నీళ్లు తెచ్చుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన గ్రామపంచాయతీలో నిధులు లేవని ఎక్కడినుండి నిధులు తేవాలని విద్దురణగా సమాధానం ఇస్తున్నారన్నారు. గ్రామంలో నీటి సమస్య మరియు నీటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన ఆమె చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామ సమస్యలు పట్టని విధంగా భూంపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వ్యవహరిస్తుందని వారు వాపోతున్నారు భూంపల్లి గ్రామంలో నీటి

సమస్య లేకుండా ఒక పైప్ లైన్ దవ్వించి నీటి సమస్య పరిష్కరించాలని వివరించగా ఆమె సమాధానం చెప్పకుండా గ్రామ పంచాయతీలో నిధులు లేవని మాత్రమే చెప్పడం గమనార్థం భూంపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి సాధించి ఏడో వార్డులో నీటి పైపు దవ్వించి ప్రజల దాహం తీర్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన కొందరు పంచాయతీ కార్యదర్శులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు పంచాయతీ కార్యదర్శులు ప్రతి నీటి వసతులపై అవగాహన ఉండాలని కలెక్టర్ వివరించినా కానీ కొందరు పంచాయతీ కార్యదర్శి లో తీరు మారడం లేదు తాగునీటి సమస్యలు రాకుండా చూడవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిలపై ఉందని కలెక్టర్ గ్రామాలలో ఉన్న ట్యాంకర్ అందుబాటులోకి తీసుకురావాలని ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించాలని సూచించిన భూంపల్లి పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ చెప్పిన వాటికి వ్యతిరేకంగా ఉంది భూంపల్లి గ్రామంలో ఉన్న ఊరడి చిన్న పెంటయ్య బోరు వద్ద నుండి తాగడానికి మంచినీరు బైకులపై ట్రాక్టర్ల పై తీసుకురావడం జరుగుతుంది ఏడో వార్డులో నీటి సమస్య ఉందని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన కానీ మీరు ఫస్ట్ మీ గ్రామం నుండి డబ్బులు పెట్టుకోండి బిల్లు రాగానే నేను ఇప్పిస్తానని చెప్పడం గమనార్థం ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇలా మాట్లాడడం పై గ్రామస్తులు చర్చించు కుంటున్నారు గ్రామంలో నీటి సమస్య పరిష్కరించడంలో విపుల్లమైతున్న భూంపల్లి పంచాయతీ కార్యదర్శి పై తగ్గిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆగ్రో చైర్మన్

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 28. బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల పరిధిలోని మైలారం సొసైటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మరియు బీర్కూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. మన నియోజకవర్గంలో యాసంగి వరి ధాన్యం కోతలు అన్ని జిల్లాలతో పోలిస్తే ముందస్తుగా ప్రారంభమయ్యాయి, అందుకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నాము రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలి ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు,కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు.. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29. శుక్రవారం తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలోని శ్రీ భీమేశ్వరాలయం సమీపంలోని చెక్ డ్యాం లోని పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. గ్రామంలో 240 హౌస్ హోల్డ్స్ కి గాను 316 జాబ్ కార్డ్స్ ఉన్నాయనీ, 280 యాక్టివ్ కూలీలు పనులకు హాజరవుతున్నారని తెలిపారు. దాదాపు ఒక వారం నుండి చేపడుతున్న పూడికతీత పనుల్లో కూలీలకు కూలీ చెల్లించడం లేదని, పోస్టాఫీస్ ద్వారా చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని కూలీలు కలెక్టర్ కు వివరించారు. పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా కూలీ చెల్లించే విధంగా ఏర్పాట్ చేయాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారికి సూచించారు. అనంతరం శ్రీ భీమేశ్వరాలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దేవాలయం పురాతన కాలం నాటిదని, పర్యాటకంగా అభివృద్ధి పరచాలని పూజారులు, గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. రోడ్డు సౌకర్యం, నీరు, టాయ్ లెట్స్ ఏర్పాటుచేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని నర్సరీ ను పరిశీలించి, ఇంటింటికీ పంపిణీ చేసే విధంగా పండ్లు, పూల మొక్కలను పెంచాలని తెలిపారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలో కలెక్టర్ మొక్కలకు నీరు పోశారు. ప్రతీ రోజు మొక్కలకు నీరు పోయాలని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గ్రామస్తులు ప్రమీల ఇంటికి భూమి పూజ చేసి, నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఆ తరువాత బ్రహ్మాజీవాడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలకు వాటరింగ్ నిర్వహించారు. ఏవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించాలని, గాప్ లలో కొత్త మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఇన్చార్జి తహసీల్దార్ రేఖ, ఎంపీడీఓ సాజిద్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, ఇతర మండల అధికారులు, పాల్గొన్నారు.

ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజనసభ

రాజంపేట మార్చి 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ కంది శివ రాములు అధ్యక్షతన మహాజనసభ సమావేశంలో 2024 జనవరి 10 నుండి 2025 మార్చి 15 వరకు సంఘ జమా-ఖర్చుల వివరాలను సంఘ సెక్రటరీ ఏ.కె. సాయిలు చదివి వినిపించారు. ఈ వివరాలను సమావేశానికి హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశంలో రుణమాఫీపై కీలక చర్చ జరిగింది. రుణమాఫీ ఇంకా అందని సభ్యులందరికీ ఏకకాలంలో రుణమాఫీ అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ ప్రతిపాదనకు సమావేశంలో పూర్తి మద్దతు లభించింది.ఈ మహాజనసభలో సంఘ సభ్యులైన బాణాల మల్లారెడ్డి, గడ్డం రాజిరెడ్డి, తోట మధుకర్, బండారి చిన్న సాయిలు, బాణోత్ రెడ్డియా, లంబాడి మాలి, ధరిపల్లి దుర్గారెడ్డి, పులి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు. అలాగే, వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యులు మరియు పత్రికా ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో హాజరయ్యారు.సమావేశం సజావుగా ముగిసిన అనంతరం, సంఘం అభివృద్ధి మరియు సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని చైర్మన్ కంది శివరాములు పిలుపునిచ్చారు.

రాజంపేట మండల పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

రాజంపేట మార్చి 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా రామకృష్ణ, ఉపాధ్యక్షురాలుగా స్వాతి, జనరల్ సెక్రటరీగా వంశీ కృష్ణ, కోశాధికారిగా వసంత ఎన్నికయ్యారు.ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ, పంచాయితీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యవర్గ సభ్యులంతా సమిష్టిగా పనిచేసి సంఘ సభ్యుల హక్కుల కోసం పోరాడతామని ఆయన పేర్కొన్నారు.

బస్వాపూర్ గ్రామంలో దొంగల బీభత్సం

రాజంపేట (బిక్కనూర్) మార్చి 28 (ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రాత్రి తొమ్మిది ఇళ్లలో తాళాలు పగలగొట్టి, బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, చోరీకి గురైన ఇళ్లను పరిశీలించారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. గ్రామంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. "త్వరలోనే దొంగలను పట్టుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. ఒకే రోజు ఇన్ని దొంగతనాలు జరగడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. రాత్రి పహరా కట్టించాలని గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి, దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గ్రామస్థులు పోలీసులను ఆశ్రయించి, భద్రతను పెంచాలని కోరుతున్నారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో దొంగలను త్వరగా పట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఒకే దేశం - ఒకే ఎన్నిక"పై

– బీజేపీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు దశ నిర్దేశం

రాజంపేట మార్చి 28 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "ఒకే దేశం - ఒకే ఎన్నిక" అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నంది వేణు మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. రాజకీయ పార్టీలపై ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాబోయే వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశముంది. త్వరలోనే ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి," అని పేర్కొన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రతిపక్ష ఆరోపణల వల్ల కలిగే అపోహలను తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మండలి సభ్యుడు విపుల్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంధ్య బాలరాజ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, బీజేపీ నాయకులు సాయిరెడ్డి, రాములు, సంతోష్, సతీష్, రమేష్, నరేష్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుని సెల్ ఫోన్ అప్పగింత

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 29. మాచారెడ్డి మండలంలో ఒక వ్యక్తి కొన్ని రోజుల క్రితం తన సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సిఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్ గుర్తించి శుక్రవారం బాధితుడు రంజిత్ కు ఫోను అప్పగించినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. సెల్ ఫోన్ లను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఎస్సై సూచించారు.

షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

- నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- నిరుపేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటాను
- పదవులు ఎప్పుడు ఎవరికి శాశ్వతం కాదు
- పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉంది
- ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్

రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి గ్రామాల్లో నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న వయసులోని యువకుడు షాదుల్లా మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులబాధతో ఆత్మహత్య పరిష్కారం కాదని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని. పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగుడు. బెట్టింగులు అలవాటు పడి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తే విద్యార్థులు పై చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఉమ్మడి మండలబిఆర్ఎస్ అధ్యక్షులు చింతకింది మంజూరు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి. మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్ చారి. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్. ఇసాక్. మహమ్మద్ రఫీ.గ్రామ నాయకులు బాసం నరసింహారెడ్డి. గౌరీ గారి పరుశరాములు. బంగారెడ్డి గారి లింగారెడ్డి. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట్‌లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

- భద్రాచల రామయ్య కళ్యానానికి తలంబ్రాలు అందజేత
- రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తికి ఘన సన్మానం
- మా తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం అదృష్టమన్నా భక్తులు

రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల నిర్విరామ ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నాడు శిశుమందిర్ స్కూల్ లో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గత 2సంవత్సరాల నుండి రామాయంపేట్ నుండి భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలను తీసుకెళ్తున్న రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. లక్షల మంది భక్తులను భాగస్వామ్యం చేయడం కృషి, పట్టుదల అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రవేందర్, చంద్రకళ, వనజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

- సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు మరిన్ని సేవలు చేస్తూ రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, వహీద్, కాంగ్రెస్ నాయకులు సమీర్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం,నేతి శ్రీనివాస్,ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్,కైలాస ప్రభాకర్, ఉప్పల కృష్ణమూర్తి,ఎర్రం శ్రీనివాస్, గౌరీ శంకర్, సిద్ధి నవీన్, ఉమేష్, కైలాస ప్రశాంత్, రాము, గంగాధర్, శ్రీహరి, గంగ రమేష్, శంకరయ్య,ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో హుస్నాబాద్

- అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 1.5 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ప్రజలు

హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ అక్కన్న పేట్ మండల పరిషత్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో అక్కన్నపేట నూతన మండల పరిషత్ కార్యాలయం మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2 రోజుల క్రితం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి హుస్నాబాద్ కు రావడం, తాజాగా అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి): ఏప్రిల్ 2వ తేదీ నుండి ప్రారంభించనున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా తో కరపత్రాలు పార్టీ కార్యక్రమాలు ఏఐసీసీ రూపొందించిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగంలో మారుస్తామని తెలిపిన బిజెపి 250 సీట్లు రావడంతో వెనక్కి తగ్గిందని లేదంటే రాజ్యాంగాన్ని మార్చేవారన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమం కోసం పోరాడుతోందని చరిత్రలో అనేక నిర్ణయాలు తీసుకుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం కోసం కొట్లడిందన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పోరాటం చేసే అవకాశం అందరికి దొరకలేదని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాల చైర్మన్ కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్ తాజా మాజీ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, భూక్య సరోజన, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బిక్య నాయక్, పట్టణ 20 వార్డులు ఇన్చార్జిలు బూరుగు కృష్ణస్వామి, పిల్లి తిరుపతి, కేశవేణి రమేష్ , బోనగిరి రజిత, మైదంశెట్టి వీరన్న, పెరమండ్ల నర్సాగౌడ్ , నాయిని రజిత, కమలమ్మ, రవీందర్, కాంగ్రెస్ కార్యకర్తలు నగేష్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా భాషను 8 వ షెడ్యూల్‌లో చేర్చాలని శాసన సభలో తీర్మానం

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి): బంజారా భాష (గౌర్ బోలి)ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని పేర్కొంటూ తెలంగాణా శాసన సభ లో తీర్మానం చేసినందుకు హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు హుస్నాబాద్ కాంగ్రెస్ నేతలు, బంజారా మహిళలు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంజారా లను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ టెలిఫోన్ ద్వారా ప్రసంగించారు. బంజారా భాష ను 8 వ షెడ్యూల్ లో చేర్చాలని శాసన సభ లో తీర్మానం జరిగిందని మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మీకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత రావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. బంజారా లు అధికంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ నూతన భవనానికి కోటి 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అనంతరం అక్కన్నపేట ప్రజలు మంత్రి పూర్ణం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా మల్లికార్జున బ్రమరాంబిక స్వామి రథోత్సవం

- 48 వ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 28. వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక స్వామి రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 48 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాలుగవ రోజు రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వీధుల్లో స్వామివారిని వైభవంగా ఊరేగించారు. భక్తులు పూలతో అలంకరించిన మార్గంలో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా వేదపండితులు ఈ ఉత్సవాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం పొందారు. దేవస్థానం పర్యవేక్షణలో వైభవంగా జరిగిన ఈ ఉత్సవం ఆలయ పరిసరాలను భక్తి మారుమోగేలా చేసింది. రథోత్సవం భక్తుల మధ్య కన్నుల పండుగగా సాగింది. స్వామివారిని రథంలో ఊరేగించగా, వేద ఘోషలతో ఆలయ ప్రాంగణం అంత మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేత

జహీరాబాద్, మార్చ్ 28(ప్రజా జ్యోతి న్యూస్) ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు డా||సిద్దం.ఉజ్వల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలం వివిధ గ్రామాలకు చెందిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా||సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం

సాంస్కృత సారధిలో ఉద్యోగాలు కల్పించారు

రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ వెంకటేష్ అన్న దరువు అంజన్న నగరికంటి కిరణ్ ఆదేశానుసారం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం రాజేష్ జిల్లా ఉపాధ్యక్షుడు

విలేకర్ల సమావేశంలో విలేకరుల సమావేశం నిర్మించడం జరిగింది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కాళ్ల గజ్జలు కట్టి భుజాన గొంగజేసి తమ ఆటపాలతో తెలంగాణ రాష్ట్రం సాధించ వరకు ఉద్యమ నిరుద్యోగ కళ పాత్ర ముఖ్యమైందని దాని ఫలితంగా అందులో నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు కేసీఆర్ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఉద్యమ నిరుద్యోగదారులకు సామెత సాధించిన ఉద్యోగ ఉపాధి కల్పించాలని హిందూ సభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మరియు ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి కి సిద్దిపేట జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల తరఫున కళాభివందనాలు తెలియజేస్తున్నాం అందరికీ సంస్కృతిక సారధిలో ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము.

షబ్ ఎ ఖదర్ లైలతుల్ ఖదర్ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు

జహీరాబాద్, మార్చ్ 28(ప్రజా జ్యోతి న్యూస్)ఝరాసంగం ఆలంగిరి జామియా మసీదులో మత గురువు మొహమ్మద్ ఫిర్దోస్ మాట్లాడుతూ..షబ్-ఎ-ఖదర్ యొక్క ప్రాముఖ్యత ముస్లింలు రాత్రిపూట ఆచరించే ఆచారాలు వాటిని పాటించడంలో ఈ రంజాన్ నెలలో చాలామంది రాత్రంతా ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ పఠిస్తూ గడుపుతు 30 రోజులు ఆచరించే కురాన్ ను వింటూ కొందరు పేదలకు ఆహారం ఇవ్వడం మరియు పేదలకు సహాయం చేయడం వంటి దాతృత్వాలు కూడా చేస్తారు. లైలతుల్ ఖదర్ అత్యంత శుభప్రదమైన రాత్రులలో ఒకటి మరియు ఇస్లాంలో పవిత్రత పరంగా దీనికి సమానమైన రాత్రి బహుశా మరొకటి లేదు. ఈ రాత్రి సాధారణంగా రంజాన్ చివరి పది రోజులలో ఉంటుందాని ఆ రోజుల్లో ఇది ఆశ్రమంలోని బేసి రాత్రు లలో ఉంటుంది. పంక్తులు వివిధ ఆయత్‌లు మరియు హదీసుల వెలుగులో రాత్రి యొక్క కొన్ని ప్రధాన ధర్మాలను అందిస్తాయని.ఖురాన్ లో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అన్నారు ఈ ఖురాన్ ఆయత్ నుండి, లైలతుల్ ఖద్ర్ తో ముడిపడి ఉన్న అతి పెద్ద ధర్మం ఏమిటంటే, ఈ రాత్రిలోనే అల్లాహ్ మానవాళికి ఖురాన్ ప్రసాదించాడు, ఇది బహుశా అల్లాహ్ మానవాళికి పంపిన అతిపెద్ద బహుమతి కావచ్చు. కాబట్టి, ఏ కారణం చేతనైనా ఒక ముస్లిం రాత్రిని జరుపుకోవాలనుకుంటే, అతి పెద్దది బహుశా అల్లాహ్ తన అతిపెద్ద బహు మతిని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పై ఈ రాత్రినే పంపాడనే వాస్తవం, కాబట్టి దీనిని ఈ బహుమతి కోసమే, అయితే, అంతిమ ఎంపిక ఏమిటంటే, ఈ అత్యంత శుభకరమైన రాత్రి నుండే పవిత్ర ఖురాన్ చదవడం అర్థం చేసుకోవడం నేర్చుకోవడం ప్రారంభించడం విశ్వాసం సంప్రదాయానికి చాలా సంబంధించినదిబీ అత్యంత ముఖ్యమైన దీవించబడిన రాత్రులలో ఒకటి. ఖురాన్ విశ్వాసాల ప్రకారం, ఖద్ర్ రాత్రి ప్రత్యేకమైనది అల్లాహ్ క్షమాపణ కోరేవారికి ఆయన మార్గదర్శకత్వాన్ని అర్థించేవారికి ఆయన నుండి ఆశీర్వాదా లు లభిస్తాయని వాగ్దానం చేయబడింది. అని అన్నారు. మన భారతదేశ సుఖ సంతోషాల గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మత విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సుఖ సంతోషా లతో ఉండాలని దేవునితో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ గ్రామ ముస్లింల పెద్దలు అందరూ కలిసిమెలిసి పాల్గొన్నారు.

నేడు శని అమావాస్య వేడుకలు

జహీరాబాద్, మార్చ్ 28(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి సప్తపురి

శనిఘాట్ దేవాలయంలో శని అమావాస్య వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి స్వామి వారికి తైలాభిషేకం, శని మహాయజ్ఞం, మహా మంగళహారతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆలయానికి చుట్టుపక్కల గ్రామస్తులు కాకుండా తెలంగాణ కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

నాల్గవ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి,ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ నిఖత్ జరీన్,మాజీ అంతర్జాతీయ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కొరకు ప్రత్యేక శ్రద్ధతో తగిన సౌకర్యాలను సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, క్రీడాకారులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్,నేషనల్ కరాటే అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా గాగిల్లాపూర్ తాండా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూరారం వైష్ణవి నగర్‌లో లక్ష్మీ గణపతి ఆలయ పూజ, అన్నదానంలో భక్తుల సమూహం

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి) : సూరారం 129 డివిజన్ పరిధిలోని వైష్ణవి నగర్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతన నంగా నిర్మించిన లక్ష్మి గణ పతి ఆలయా మండల పూజ మరియు అన్నదాన కార్యక్ర మాన్ని పురస్కరించుకొని బి.ఆర్.స్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, నాగభూషణం, చంద్రశేఖర్ రెడ్డి, అప్పరావు తాటి రవి కుమార్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి.

– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్లో అనుమతులు లేకుండా ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తున్నాయని, వీటివల్ల ప్రభుత్వం ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హాయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగుతుందని దానిని వెంటనే అరికట్టాలని నేడు సిపిఐ నాయకత్వం గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో మున్సిపల్ అధికారులు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ సోనల్ కమిషనర్ అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మానుదారులతోటి ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేపనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కావున మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, జంబు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం అందుకున్న దార్ల.శ్రీనివాస్

ఉత్తమ జర్నలిస్టుగా దార్ల. శ్రీనివాస్‌కు దక్కిన అరుదైన గౌరవం

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 28(ప్రజాజ్యోతి) : తాను నమ్ముకున్న జర్నలిజం వృత్తిని దైవంగా భావించి రెండు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై వార్త కథనాలు వ్రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ జర్నలిజం వృత్తికి వన్నె తీసుకు వస్తున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామానికి చెంది, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో నివసిస్తున్న తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ కు తెలుగు ఉగాది బిజినెస్ ఇన్ ఫ్లూ యన్సర్స్ అవార్డు 2025 వరించింది. భారత్ టుడే న్యూస్ ఛానల్, ప్రజా జ్యోతి, ఇండియన్ క్రానికల్, యోయో టీవీ, ఎస్ బిఎంఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో గురువారం తెలుగు ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ యొక్క సేవలను గుర్తించి ఉత్తమ జర్నలిస్టుల కోటాలో ఉగాది పురస్కారాల కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా ఆయనకు ఉగాది పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దార్ల.శ్రీనివాస్ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో తన పేరును చేర్చడం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను, జర్నలిస్టులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రపంచ జల దినోత్సవం నీటి పొదుపు అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో వరల్డ్ వాటర్ డే నీటిని వృధా చేయకూడదు అని అవగాహన కలిగించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి ఆఫీస్ పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతల పై అవగాహన కార్యక్రమాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ జలమండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ,ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు వారు పాల్గొని జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల,భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి కృష్ణ సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు,యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంఠ,నరేష్ నాయక్,శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్,మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్,కాలనీ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరులు,కాలనీలోని ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ...వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్ ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్ని కాపాడినప్పుడే మంచు దిబ్బలు కాపాడబడతాయి హిమనీ నదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి వాటర్ బోర్డ్ సిబ్బంది,ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్,ఆదర్శ్,క్రాంతి ఎన్జీవో జయశంకర్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితోనే క్రీడలకు ప్రోత్సాహం వి.జగదీశ్వర్ గౌడ్

హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తాం..

శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభసభాపతి గడ్డం ప్రసాద్ టీఎస్ కే డి ఎ అధ్యక్షులు,పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్‌ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని శాసనస సభాపతి గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయ మన్నారు, దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని శుక్రవారం ఉదయం తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం,నైపుణ్యాన్ని భారత్ దేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి క్రీడాకారులకు చాలా ప్రోత్సాహం అందిస్తున్నారని, కరాటే పోటీలను ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్, రఘునందన్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లి గ్రామ శివారులో మూడు ఎకరాల భూకబ్జా

భూ కబ్జాపై తహసిల్దారుకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

నందిగామ, మార్చ్ 28(ప్రజాజ్యోతి) : నందిగామ మండలం వీర్లపల్లి, అప్పాడ్డిగూడ గ్రామ శివారులో గల 152,153 సర్వే నెంబర్లలో గల మూడు ఎకరాల లావాణి పట్టా భూమిని ప్రభుత్వం గతంలో పేదలకు కేటాయించింది. ఇట్టి భూమికి ఆనుకుని ఉన్న కావలి లక్ష్మమ్మ తమ భూమితో పాటు పేదలను భయభ్రాంతులకు గురిచేసి ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాల భూమిని కబ్జా చేసి అక్రమంగా వ్యవసాయం చేస్తున్నారని, ఇట్టి భూమిని కబ్జా చేసిన కావలి లక్ష్మమ్మ మరియు కుటుంబ సభ్యులపై తగిన చర్యలు తీసుకుని వారి నుండి భూమిని గతంలో కేటాయించిన నిరుపేద లకు ఇప్పించవలసిందిగా అలాగే ఇన్ని రోజులుగా కబ్జాలో ఉన్నం దుకు కావలి లక్ష్మమ్మ, ఆమె కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నందిగామ ఎమ్మార్వోకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

వీర్లపట్టిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

- ఎంపీ కెవిఆర్ సహకారంతో అభివృద్ధి పనులు
- బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొప్పి శ్రీహరి

తాండూర్, మార్చి 28 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం వీర్లెట్టిపల్లి గ్రామంలో చేవేళ్ళ పార్లమెంటు సభ్యుడు (ఎంపీ) కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని బిజెపి ఓబిసి మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బొప్పి శ్రీహరి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (యంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. యంపి ల్యాండ్స్, తదితర కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటికి వరకు రూ 12లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీడె నాగప్ప, ఎర్ర శ్రీనివాస్, పరశురాం, శంకర్, శ్రీనివాస్, శేఖర్, చీమల హరీష్,నర్సింహ్మ, జర్నప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం

- 50 వేలలోపు రుణాలకు నూరు శాతం రాయితీ
- వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప

బషీరాబాద్, మార్చి 28 ప్రజా జ్యోతి : రాజీవ్ యువ వికాసం పథకం 50వేల లోపు రుణాలు తీసుకున్నవారికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మొత్తం ఈ పథకం ఆరు వేలకోట్లతో ప్రభుత్వం అమలు చేస్తుంది, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధి పొందుతారని అన్నారు. ఈ పథకం ద్వారా 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ మొత్తం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం చేయనున్నది ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

రాయికోడ్, మార్చి 28 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని శ్రీ సాయి ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు పిఎసిఎస్ ఇందూర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.పలు రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎరువుల, విత్తన మరియు పురుగు మందుల లైసెన్సును ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని డీలర్లకు చెప్పారు. నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల విక్రయాలు చేయాలన్నారు. స్టాక్ బోర్డులో రోజువారి ఎరువుల వివరాలు పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సత్యనారాయణ, ఏవో సారిక తదితరులు ఉన్నారు.

ప్లాటినంతో ఉగాదిని ప్రత్యేకంగా జరుపుకోండి

శేరిలింగంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి): ఉగాదికి తెలుగు లోగిళ్లలో ఎంతో ప్రత్యేకత ఉంది. వసంత ఋతువును ఆహ్వానిస్తూ.. కొత్త ఆరంభాలకు సంకేతంగా ఈ పండగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు సంప్రదాయాన్ని పాటిస్తూ ఆనందాన్ని పంచుకుంటూ,కొత్త అధ్యాయాన్ని స్వాగతించేందుకు కలుసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని, అరుదైన, విలువైన ప్లాటినం తో మరింత విశిష్టంగా మార్చుకోవచ్చు. శాశ్వతమైన కాంతిని కలిగి ఉన్న ఈ ప్లాటినం ఉగాది నాడు కొత్త అవకాశాలు,ఆకాంక్షలకు వేదికగా నిలవనుంది. మీ కోసం ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందాలనుకున్నా,మీ ప్రియమైన వారికి అర్థవంతమైన బహుమతిని అందించాలనుకున్నా,ప్లాటినం ఆభరణాలు వైపు చూడవచ్చు. మెన్ ఆఫ్ ప్లాటినం,ప్లాటినం ఎవారా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ కలవు. ఇవి పురుషులు, స్త్రీలు,యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలు. ఏది ఎంచుకున్నా ప్లాటినం మృదువైన మహత్యం ఉగాది వేడుకలకు మరింత అందాన్ని తెస్తుంది. 95 శాతం స్వచ్ఛత కలిగిన ప్లాటినం అత్యంత విలువైన లోహాలలో ఒకటిగా పేరు పొందింది. నక్షత్రాలలో పుట్టిన ఈ అరుదైన లోహం దినసరి వాడకంలోనూ తన ప్రకాశాన్ని,రూపాన్ని కోల్పోదు. మెన్ ఆఫ్ ప్లాటినంలోని ఆకర్షణీయమైన గొలుసులు, ప్లాటినం ఎవారాలోని ఉంగరాలు,చెవి గొలుసులు, కంకణాలు,ప్లాటినం లవ్ బ్యాండ్స్ లోని శాశ్వతమైన ప్రేమ ప్రతీకలు మనస్సుకు ఎంతో హాయిని ఇస్తాయి. ప్రతీ ఆభరణం ఒక కళాఖండంగా ఉంటుంది. ఈ ఉగాది నాడు అందమైన ప్లాటినం ఆభరణాలు ధరించండి. ఇవి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆభరణాల దుకాణాలలో లభ్యమవుతున్నాయి.

ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి

– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి) : 125 – గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు (2,00,000/–) కి ఎల్ఓసీ మంజూరు చేయించగా పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గ

వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 28, ప్రజా జ్యోతి:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు.

ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపినారు. అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్ ,అబ్దుల్ ఇమ్రాన్ మహమ్మద్ అఫ్రోజ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న కాలనీ

- పడకేసిన పారిశుధ్యం

మల్లాపూర్ మార్చి 28,ప్రజాజ్యోతి:

మురుగు నీళ్లు.. దోమలు.. దుర్గంధంతో ఆ కాలనీ అంతా కంపు కొడుతుంది. మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్యం పడకేసింది. అధికారుల పనితీరు ఫోటోలకే పరిమితం అయిందని పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో కాలనీ అంతా దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారు కాలనీ కావడంతోనే పట్టింపు కరువైందా అనేది ప్రశ్నార్థకం. నెలల తరబడి డ్రెయినేజీ తీయకపోవడంతో డ్రెయినేజీ నిండా మొలకెత్తిన పిచ్చిగడ్డి అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతోంది. అయితే ఆ గ్రామానికి ప్రత్యేక అధికారి ఎంపిడివొ కావడం గమనార్హం. ఇప్పటికైన అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపడతారా..పట్టిపట్టనట్లు వ్యవహరిస్తారా వేచి చూడాలి.

జిల్లా విద్యాశాఖ అధికారిచే జడ్పిహెచ్ఎస్ వెలుగొండ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్,మార్చి28, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం జడ్పిహెచ్ఎస్ .వెలుగొండ పాఠశాలల్లోని ఉపాధ్యాయ బృందం వారు వినూత్నంగా తయారుచేసిన పాఠశాల క్యాలెండర్ ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కే .రాము శుక్రవారం రోజున ఆవిష్కరించినారు . అనంతరం డిఇఓ పాఠశాల బృందాన్ని అభినందిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరుగుటకు విద్యార్థులకు ఆసక్తిని కలిగించేలా, విద్యార్థుల ఫోటోలతో వినూత్నంగా మన ప్రభుత్వబడి సమాజానికి మరింత చేరువ కావాలని తద్వారా పాఠశాలలో నమోదు పెరిగేలా కార్యాచరణ తయారు చేసుకొని అమలుపరచాలని తెలిపినారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా

ఆలోచించి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వ బడిలోనే విద్యార్థులు బలమైన పునాది వేసుకొని సమగ్ర అభివృద్ధిని సాధించగలరని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు , జడ్పిహెచ్ఎస్. వెలుగొండ ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వి. శ్రీనివాస్, ఎం రాజేశం, ఎం. కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

అర్ధరాత్రి సమయం లో నిఘా మరింత పటిష్టం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,మార్చి 28,(ప్రజాజ్యోతి)

శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిన్న రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే హెల్త్ కార్డులు

జగిత్యాల టౌన్, మార్చి28, ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత వైద్యం కోసం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగలు గా హాజరై వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రభుత్వం వైద్య ఆరోగ్య వేశారని వారు సేవే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎనలేని సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా

హెల్త్ కార్డులు ప్రభుత్వము మంజూరు చేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు ప్రభుత్వ పాఠశాల నూతన జగిత్యాల లో పనిచేస్తు పదవి విరమణ పొందుతున్న కె సదానంద చారి ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు సమావేశం ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వారన్నారు ఈ సందర్భంగా సదానంద చారి 29 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థు ల భవిష్యత్తు కు బంగారు బాటలో తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి సమన్వయకర్త వేణు గోపాల్ ప్రధానోపాధ్యాయులు లలిత వెంకటేశ్వరచారి సత్యరాజు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

కళా విశిష్టతను చాటి చెప్పిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ - ఎలిగెన్స్ పేరుతో ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జగిత్యాల డిఎస్పీ రఘు చెందర్, ఆల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

జగిత్యాల టౌన్, మార్చి28,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని శివవీది అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అథితులు మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతనందించాలని మరియు విద్యలో రాణించడానికి తగిన ప్రోత్సాహకాలు అందించి వారిని అగ్రగామిగా నిలిపే బాధ్యతను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయుతనివ్వాలని జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు జగిత్యాలలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో "ఎలిగెన్స్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ వేడుకలలో భాగంగా ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విధేయత, ఆప్యాయత, ప్రేమ అనురాగాలను పెంపొందించుకోవాలి అని మరియు పాఠశాలలో క్రమశిక్షణతో పాటిస్తూ విద్యను నేర్చుకోవాలని సూచిస్తూ ఉపాధ్యాయులు బోధించిన విధానాలను క్రమం తప్పకుండా పాటించినట్లయితే తప్పనిసరిగా విజేతలుగా మారతారని చెప్పారు.

తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో ఆప్యాయతతో మెదలుతూ వారిలో దాగివున్న ప్రతిభను ఉపాధ్యాయులతో కలిసి వెలికితీయడానికి కృషి చేయాలని చెప్పారునేడు ప్రపంచంలో అనేక సాంకేతిక

మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసి సమాజాభివృద్ధికి చేయూత అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో అమలు పరుస్తున్న వివిధ విద్యా విధానాలు మరియు ప్రోత్సాహకాలు అందించే ప్రక్రియ చాలా విశిష్టమైనదని మరియు ఇతర విద్యా సంస్థలకు చాలా ఆదర్శనీయమని డా.వి. నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ ఎనలేని కృషి చేస్తున్నదని మరియు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందించడంతో పాటు చదువు కావలసిన వనరులను అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ అందజేస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ అప్స్ కు దూరంగా ఉండి చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి విజేతలుగా ఉండి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

నేడే శ్రీ క్రోది నామ సంవత్సర చివరి అమావాస్య

ఈ అమావాస్య రోజున ఏమి చేయాలి ?

జగిత్యాల టౌన్, మార్చి28,(ప్రజాజ్యోతి)

ఈ సంవత్సరం చివరి అమావాస్య గురించి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉపసకులు శ్రీ

అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరిస్తూ అమావాస్య' అనగానే దీని ప్రత్యేకతపై అందరూ దృష్టి పెడతారు. ఈ క్రోది నామ సంవత్సరం చివరి అమావాస్య శనివారం రోజున ఏం చేయాలనే విషయాన్ని గురించి , ఏం చేస్తే బాగుంటుందనే విషయాన్ని గురించి సందేహాలను వ్యక్తం చేస్తుంటారు. సరైన సమాధానం లభించక సతమతమైపోతుంటారు. అయితే శాస్త్రాన్ని అనుసరించి నడచుకునే వాళ్లకి దీని గురించి ఎంతో కొంత తెలిసి ఉంటుంది. ఈ క్రోది నామ సంవత్సరం చివరి అమావాస్య శనివారం రోజున రావిచెట్టు కింద ఆవనూనె తో దీపాలను వెలిగించవలెను నాలుగు దీపాలు వెలిగించి నాలుగు దిక్కులా చూసేలా పెట్టాలి

ఆవనూనె లేకపోతే నూవుల నూనె అయినా

శ్రేష్టం కానీ దీపారాధన నూనె అని దిక్కుమాలిన నూనె వాడకూడదు (మంచి ఫలితం లేకపోగా సమస్యలు పెరుగుతాయి.)ఇది జీవితంలోని ఇబ్బందులు మరియు సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది.ఈ రోజున ఉపవాసం ఉండాలి హిందూ గ్రంథాలలో, ఈ ఉపవాసాన్ని అశ్వత్ ప్రదక్షిణ వ్రతం అంటారు. ఈ రోజు రావి చెట్టును పూజించాలి. శని దేవుడిని కూడా పూజించాలి.ఫాల్గుణ అమావాస్యపై రావి చెట్టు పూజఫాల్గుణ అమావాస్య రోజున రావిచెట్లను పూజించడం చాలా ప్రయోజనకరంగాపరిగణించబడుతుంది. రావి చెట్టులో త్రిదేవులు నివసిస్తారు అని నమ్ముతారు. వేర్ల వద్ద నీరు మరియు పాలు సమర్పించి, ఆపై పువ్వులు, అక్షత, చందనం మొదలైన వాటితో పూజ చేయాలి. రావి చెట్టు యొక్క 108 పరిక్రమాలను దారం ఉపయోగించి చేయాలి. రావి చెట్టు కింద దీపం వెలిగించాలి. ఈ నియమాలను పాటించడం ద్వారా పితృ దోషం, గృహ దోషం, శని దోషాల వల్ల కలిగే అశుభాలు తొలగిపోయి కుటుంబంలో శాంతి నెలకొంటుంది.

స్నానం దానం యొక్క ఫాల్గుణ అమావాస్య ఫాల్గుణ అమావాస్య నాడు స్నానం చేయడం మరియు దానధర్మాలు చేయడం చాలా ముఖ్యమైనవి. ఈ రోజున మౌనం పాటించడం కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర సన్నాహక సమావేశం

చొప్పదండి, మార్చి 28 (ప్రజా జ్యోతి):

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై

బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ

చొప్పదండి, మార్చి 28 (ప్రజా జ్యోతి):

చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం

మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ సపాయి జీతాలు

వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కు వినతిపత్రం.

సుల్తానాబాద్, మార్చ్ 28(ప్రజా జ్యోతి):

గత ఐదు నెలలుగా సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పనిచేసే సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల

అధ్యక్షులు ఆవునూరి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేసే సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సఫాయి కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ఆవునూరి సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆషాదం ముఖేష్, జిల్లా నాయకులు ఏ దులశంకర్ క్యాదాషి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పెంచుకుందాం

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఆడెపు శంకర్, రాష్ట్ర నాయకులుగా గూడూరు వైకుంఠంలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి),

మార్చి 28: భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఆడెపు శంకర్ రాష్ట్ర నాయకులుగా గూడూరు వైకుంఠంలు

ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమని ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలుపుతూ కార్మిక పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు . తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (దేశ వ్యాప్తంగా సుమారు 25 కోట్ల మంది భవనిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది కార్డు హోల్డర్స్ ఉన్నారు. వీరి ద్వారా ప్రభుత్వాలకి

కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డుల్లో నిధులు జమైన తిరిగి కార్మిక వర్గం కోసం ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనాయి అని అన్నారు. నిత్యం ప్రభుత్వాలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పండే వరకు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని రాజకీయ నాయకులు ఆచరణలో కష్టపడే భవన నిర్మాణాల కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ బోర్డులో నిజమైన కార్మిక సంఘాలకే ప్రాతినిధ్యం లేకపోవడం బోర్డు వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలైతున్నవి అరవొకరంగా ఉన్న అవి కూడా కార్మిక వర్గానికి అందించడంలో లేబర్ అధికారుల లక్ష్యం నిండుగా ఉన్నదన్నారు. కార్డ్ పొందే విధంగా విధానంలో, సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విషయంలో సరళమైన పద్ధతుల్లో అన్లైన్ విధానాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ ఫైల్స్(క్లెయిమ్స్) అన్నిటిని వెంటనే క్లియర్ చేసి డబ్బులు వర్కర్లకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అందమైన భవనాలు నిర్మిస్తున్న భవనిర్మాణ కార్మికుల బతుకులు లో చీకటి నిండిందన్నారు . పూటకి 47 రూపాయలు కూడా ఖర్చు చేయని ప్రజలు దేశంలో 100 కోట్లు ఉంటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందినట్టుగా అని ప్రశ్నించారు. ఆదోని, అంబానీలు గంటకి కోట్లు సంపాదిస్తున్న వాళ్ళ ఆస్తి రోజురోజుకీ కోట్లాదిగా పెరుగుతున్న వైనం ఒకవైపు మరోవైపు పేదలు కార్మికుల బతుకులు రోజురోజుకు క్షీణిస్తున్న పట్టించుకోని పాలకవర్గం మరోవైపు ఉందన్నారు. బీజేపీ నా కాంగ్రెస్ అయినా బిఆర్ఐ సేన పెట్టుబడుదారుల ధనవంతుల కోసం పనిచేసే పాలకవర్గ పార్టీలకు నీతిని అర్థం చేసుకొని కార్మిక వర్గం సమరశీలంగా తమ హక్కుల కోసం చట్టాలు అమలు కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

ప్రభుత్వం 2022 కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను ఇతర పథకాలకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం కోసం కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చకుండా పెట్టుబడిదారుల, ధనికుల ప్రయోజనాలే ప్రధానంగా ఉందన్నారు. భవననిర్మాణ కార్మికులు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాల పెంపు కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

వాహనాలకు ఇక అనుమతి లేదు

ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :
పట్టణంలోని జగదాంబ సెంటర్ శిల్ప ఎలక్ట్రానిక్స్, సీతారామ థియేటర్ ఎదురుగా

డివైడర్ మధ్యలో నుంచి వాహనాలకు ఇక అనుమతి లేదు. నిత్యం ఈ ప్రాంతాలలో ఆకస్మాత్తుగా వాహనాలు రావడం వల్ల ఇతర వాహనాలు, పాదచారులకు ఇబ్బంది, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలు, ఇబ్బందులు పడే విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లడంతో శుక్రవారం ఆ రెండు ప్రాంతాల్లో కేవలం పాదాచారులు మాత్రమే వెళ్లే విధంగా వాహనాలు వెళ్లకుండా మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు సిబ్బంది మూసి వేయడం జరిగింది. దింతో ప్రజలు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఖాజా గౌస్ కు ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :
ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో – ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి

సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను శుక్రవారం పట్టణంలోని అఫురియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందులో గత 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకొని ఎన్నో ఇబ్బందులు పడి కాంగ్రెస్ జెండాను వదలని ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో – ఆర్డినేటర్ గా నియమితులవ్వడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు రానున్న రోజుల్లో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మైనార్టీ నాయకుడు యండి. గౌస్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ అజామ్, మైనార్టీ నాయకులు యండి. అక్తర్, యండి. మున్నా, యండి. అంజాద్ అలీ, యండి. షమిమ్, సుల్తాన్, సైదులు, నిజామ్, సయీమ్ తదితరులు పాల్గొన్నారు.

భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్ మీద కేసు నమోదు చేయాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ చింతిర్యాల సుధీర్ కుమార్

భద్రాచలం టౌన్, మార్చి 28, ప్రజాజ్యోతి :
భద్రాచలంలోని బహుళ అంతస్తుల భవనం కుప్పకూలి ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరం అని, నాణ్యత లేని అక్రమ బహుళ అంతస్తు నిర్మాణం చేపట్టి ఇద్దరు మృతికి కారకులైన భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్ మీద కేసు నమోదు చేసి కఠినమైన చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ చింతిర్యాల సుధీర్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, చింతిర్యాల అరుణ్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంఘటన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం చేసేలా కోరుతామని హామీ ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణంలో ఉన్న భవనాలను నిలిపివేయాలని తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని కింది స్థాయి అధికారులు చేసే పనుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. నిర్మాణ దశలోనే ఆ భవన నిర్మాణం నిలిపివేసి ఉంటే ఇంత పెద్ద ఘోరం జరిగి ఉండేది కాదు ప్రాణాలు పోయేవి కావనీ, ఇప్పటికైనా అనుమతులు లేని కట్టడాలను నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి. లేనియెడల ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి అధికారుల మీద కూడా చర్యలు తీసుకోనేల కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మతైన పానీయం... గోలీ సోడా..!

-మార్కెట్ లో కనుమరుగవుతున్న నాటి గోలి సోడా
-రూ.10 పైసల ప్రస్థానం నుంచి రూ.10 వరకు
-సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో కాలగమనంలో సోడా!
-ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో రుచులతో మార్కెట్ లోకి
-కొత్తరకం సోడాలు మార్కెట్ లోకి వచ్చిన వైనం

ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :
ఒకప్పుడు ప్రతి ఒక్కరి గొంతుల్లో చల్లటి చుక్కలను వేసిన సోడా బుడ్డిపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం..... కిష్.. కిష్... కిష్ మంటూ విజిల్స్ వేసిన సోడాబుడ్డి ఇప్పుడు చరిత్రగా మారిపోయింది. ఆంధ్రా సోడాబుడ్డి అని ముద్దుగా పిలిపించుకుంటున్నా కనిపించకుండా పోతుంది. మారుతున్న రోజులు ఎన్నో మార్పులు ఆవిష్కరిస్తున్నాయి. సోడాల్లో వచ్చిన నయా మార్పు ఆంధ్రా బుడ్డికి నామరూపాలు లేకుండా చేసింది. నువ్వు విజిలేస్తే ఆంధ్రా సోడా బుడ్డి... అని ఓ వ్యక్తి వేసే ఈలను సోడాబుడ్డితో పోల్చారు సినీ గేయ రచయిత. సోడాబుడ్డికి ఉన్న క్రేజ్ ను ఆయన ఇలా వర్ణించారు. ఎన్నో తరాలకు ఓ ఔషధంలా పనిచేసిన గోలి సోడా గలగల

ఎగిరిపోయాయి. నాడు ఇంటికి బంధువులొచ్చినా.. స్నేహితులొచ్చినా... గ్లాసు నీళ్లు కాదు... బడ్జీ కోట్టులో నుండి గోలి సోడా బుడ్డి తెప్పించి ఇచ్చేవారు. కార్క్ సోడాలు మార్కెట్ లోకి వచ్చిన తర్వాత గోలి సోడా రూపం ముక్కలైపోయింది. సీనియర్ సిటిజన్లు నలుగురు కలిస్తే ముచ్చటించుకునే వస్తువుగా మారిపోయింది. కొత్త గోలి సోడాల ఛాయలు ఇప్పుడు కనిపించడం లేదు. 10 పైసల ప్రస్థానం ...

గోలి సోడా ప్రస్థానం రూ. పది పైసల నుండి ప్రారంభమైంది. ఇలా పైసల నుంచి రూపాయలకు చేరింది. ప్రస్తుతం గోలీ సోడా ధర రూ.10 కు చేరింది. అదే నిమ్మకాయ సోడా మాత్రం రూ.15 కార్క్ సోడాలు వచ్చిన తరువాత గోలీ సోడాలను నమ్ముకున్న వారి జీవితాలు ఎన్నో గండాలను ఎదుర్కొంటున్నాయి. సోడా బుడ్డిలను శుభ్రం చేసి, నీళ్లు పోసి, గ్యాస్ పట్టి కిళ్ళి కొట్టులకు సరఫరా చేసే వారికి ఒక కేస్ (24 సీసాలు) కు రూ.5 వస్తుంది. ఇలాంటి కేస్ లు వందల సంఖ్యలో వేస్తే గాని రూ. 7 నుండి 8 వేల వరకు ఆదాయం వచ్చేది. గోలి సోడాలను నమ్ముకున్న వారికి ఆనందమైనా, ఆదాయమైనా మూణ్ణాల్లే.. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మాత్రమే చేతినిండా పని ఉంటుంది. వర్షాకాలం, శీతాకాలంలో అప్పులు చేసి సంసారాలను నడుపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో...

విభిన్న సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో గోలి సోడాల వాడకం క్రమేణా తగ్గింది. కానీ దాని క్రేజ్ మాత్రం ఇప్పటికీ తగ్గలేదు. నాటి గోలి సోడా కనుమరుగైనా.. ఇప్పుడు అక్కడక్కడా సరికొత్త రుచులతో దర్శనమిస్తుంది. సాఫ్ట్ డ్రింక్ ను కలర్ ఫుల్ గా సీసాల్లో నింపి ఆకర్షణీయంగా మార్కెట్ లోకి రావడంతో యువత వాటి వైపు మొగ్గు చూపుతుంది. ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో ఈ 5 రుచుల్లో ఇప్పుడు సోడాలు లభిస్తున్నాయి. అయితే సాఫ్ట్ డ్రింక్ లు ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పాత రోజుల్లో ....

పాత తరం వారికి గోలి సోడా ఒకప్పటి దాహం తీర్చే డ్రింక్ సోడా.... కొట్టులేని ఊరు, గ్రామం, పట్టణం అప్పట్లో ఉండేది కాదన్నది పాత తరం వారికి తెలిసిందే. ఇంటికీ చుట్టాలు వచ్చినా, పెళ్లి సంబంధాలు వచ్చినా మర్యాద కోసం ముందుగా గోలి సోడానే వారి చేతికందించేవారంటే అతిశయోక్తి కాదు. సినిమా థియేటర్లలో సైతం అప్పట్లో గోలి సోడా విక్రయాలు జరిగేవి. సినిమాల్లో ప్రత్యేకంగా గోలి సోడా మీద నాటి సినీ కవులు ప్రత్యేకంగా పాటలు రాసి జనంలోకి తీసుకెళ్లారంటే గోలి సోడాకు ఎంత క్రేజ్ ఉందొ ఇప్పటి తరం తెలుసుకోవచ్చు. సోడా.. సోడా ఆంధ్ర సోడా... గోలి సోడా.. జిల్ జిల్ సోడా... అంటూ సినిమాలో

గోలీ సోడా... ఆ పేరే ఓ ఎమోషన్... తల్లిదండ్రులను బ్రతిమిలాడి కొనుక్కున్న పిల్లలకు వరల్డ్ కప్ గెలిచినంత సంబరం... ఇదే సమయంలో అరే అబ్బాయ్ పనిలో పనిగా నాకు ఒకటి కొట్టారా... ఏంటో పొద్దున్నుంచి తిన్నది అరగలేదు... అంటూ పెద్దయన పిల్లాడి వైపు చూస్తూ చెప్పిన సంధర్భం... ఓ జ్ఞాపకం... కిష్..కిష్ మంటూ విజిల్స్ వేసే ఆంధ్రా సోడా... జిల్ జిల్ సోడా... తెలుగోడికి తప్ప దేవుడికి కూడా తెలియదు దీని మహిమ. మండుటెండలో ఒక్క గుక్క తాగితే చాలు హిమాలయమంతా చల్లదనం గుండెల్లో... అందరూ ఎంతో ఇష్టంగా తాగే ఆసోడా కాలక్రమంలో తన ప్రభావాన్ని కోల్పోయింది. రకరకాల సాఫ్ట్ డ్రింక్ ల పుణ్యమా అని సోడా దాదాపుగా కనుమరుగవుతుంది.

హాస్యనటుడు పద్మనాభం మీద చిత్రీకరించిన పాట అప్పట్లో ఆంధ్రాలో మారుమోగింది.

సినిమాల్లోనూ....

కూల్ డ్రింక్ గానే కాకుండా సినిమాల్లో ఫైట్స్ కు ఆయుదంగా కూడా చాలాకాలం గోలి సోడా కనిపించింది. గోలి సోడాను పైకి విసిరేసి... రాళ్లతో కొట్టి బద్దలు కొట్టడం వంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో కనిపించేవి. గోలీ సోడాను ఒంటి చేతితో ఓపెన్ చేయడం కూడా హీరోయిజాన్ని ఎలివేట్ చేసే సన్నివేశాలుగా ఉండేవి. కొన్నేళ్ల క్రితం వచ్చిన బన్నీ, సింహాద్రి వంటి సినిమాల్లో కూడా గోలి సోడా ప్రస్తావన ఉంది. అయితే ప్రస్తుతం పల్లె పల్లెకు విస్తరిస్తున్న కూల్ డ్రింక్ సంస్కృతి కారణంగా గోలి సోడా బండ్లు తగ్గిపోయాయి. గోలి సోడాకు డిమాండ్ తగ్గిపోయింది. అయినా ఇప్పటికీ ఎన్నో బహుళ జాతీయ కంపెనీల పోటీని తట్టుకుంటూ తన గమనాన్ని చాటుకుంటుంది. గోలి సోడా ఇప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లినా, సోడా గ్యాస్ కనిపిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం అస్తిత్వం కోసం పోరాడుతున్న గోలి సోడా ట్రెండ్ కు తగ్గట్టుగా తనకు తాను మార్చుకుంటుంది. కొత్త రుచులను కలుపుకుంటూ కాలాన్ని గెలుచుకుంటూ ముందుకు సాగుతుంది. కార్పోరేట్ కల్చర్ కు తగ్గట్టుగా గోలి సోడా ఇమేజ్ ను వాడుకుంటూ కొన్ని కూల్ డ్రింక్ బ్రాండ్ లు కూడా ఆ పేరుతో శీతల పానియాలను మార్కెట్లోకి

విడుదల చేశాయి. కానీ ఒరిజినల్ ముందు ఈ బ్రాండ్ లన్నీ వెల వెల బోతున్నాయనేది వాస్తవం.

వేమనశతక పద్యాలతో మనో వికాసం సాధ్యమవుతుంది

సత్తుపల్లి మార్చి28 ప్రజా జ్యోతి.
వేమన శతక ద్వాదశ పృచ్ఛక అవధాన కార్యక్రమంలో డీఈవో సోమశేఖర శర్మ విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి

గురువులు,తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే అఫ్రియా వంటి మేధావులను సమాజానికి అందించ వచ్చని ఖమ్మం జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ అన్నారు.విశ్వావసు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి పాఠశాల విద్యార్థిని మహమ్మద్ అఫ్రియా బాల అవధానిగా వేమన శతకంపై పన్నెండు మంది పృచ్ఛకులతో ద్వాదశ పృచ్ఛక అవధానం జరిగింది. స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గార్లపాటి,బొల్లేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవధాన కార్యక్రమంలో డిఈఒ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఎనిమిది మంది పృచ్ఛకులు శతకంపై వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు అతిథులు సైతం వివిధ అంశాలలో ప్రశ్నించారు .డిఈఒ శర్మ వేమన శతకం లోని అనేక వందల పదాలలో ఒక పదాన్ని చెప్పగా ఆ పదం ఏపద్యంలో ఉందో చెప్పి పూర్తిగా పద్యాన్ని అప్పగించింది.శతక అవధానం అనంతరం కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ వై మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి, పెనుబల్లి మండల విద్యాధికారులు రాజేశ్వరరావు, సత్యనారాయణలు మాట్లాడుతూ పట్టుమని పది పద్యాలు చదవడం రాని నేటి పరిస్థితులలో వంద వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవడమే గొప్ప అయితే ఏకంగా శతకంపై అవధానం చేసి మహమ్మద్ అఫ్రియా అద్భుతాన్ని సృష్టించిందని అన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతి అఫ్రియా అవధానం తరువాత ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు వంశీ,పోతురాజు తాము కూడా వేమన శతకంపై అవాధానం చేస్తున్న విషయం డిఈఒ కు తెలుపగా శర్మ వారిని ప్రశ్నించి ప్రతిభకు అభినందనలు తెలిపారు.అఫ్రియా, వంశి,పోతురాజులకు ట్రస్ట్ తరపున జ్ఞాపికలతో సత్కరించారు. కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు పూర్ణచంద్రరావు మాధవి,గార్లపాటి–బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, అఫ్రియా తల్లిదండ్రులు ఉస్మాన్,రబియా,సృజన పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు యాకూబ్, ఆషా,లయన్స్ సంస్థల నిర్వాహకులు వాసు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, రామిశెట్టి శ్రీనివాసరావు, దొడ్డాకృష్ణయ్య, ఉ పాధ్యాయులురమణమూర్తి, రజనీదేవి, రమాదేవి,నర్సయ్య, రమణ,కాశీం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం, మార్చి 28, ప్రజాజ్యోతి :
తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ కి సిపిఎం వినతి. తిరుమలాయపాలెం మండలంలో విస్తారంగా సాగు చేసిన మొక్కజొన్న పంట చేతికొచ్చిన సమయంలో పండిన పంటను అమ్ముకోవడానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండలంలో విస్తారంగా సాగు చేసిన మొక్కజొన్న పంటను రైతాంగం అమ్ముకోటానికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులని ఆదుకోవాలని కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరావు, దాసరి మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, నిరసన వెంకటేష్, ఎస్ రాము, సుధాకర్, గురవయ్య, బద్రి నాయక్, మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం

–తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం
కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు

ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:

గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం దక్కిందని, తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం సంతోషకరమన్నారు. భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు అని, ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం, లంబాడి ల భాష సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన మని గోర్ బోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని ఎప్పటినుంచో ఉన్న డిమాండ్ ను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ద్వారా ఇది కార్యరూపం దాలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాకటి గోపయ్య 17వ వర్ధంతి

ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :
ఇందిరానగర్ శాఖ మాజీ సిపిఐ కార్యదర్శి కాకటి గోపయ్య 17వ వర్ధంతి వేడుకలను శుక్రవారం సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాకటి గోపయ్య స్థూపానికి పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇందిరానగర్ లో మంచినీరు, సమస్య విద్యుత్, రేషన్ కార్డుల కొరకు అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకటి గోపయ్య భార్య కాకటి భద్రమ్మ, కుమారులు ఎల్లెందర్, రమేష్, రమిత, మాజీ సర్పంచ్ పాయం లలిత, చింతల సరోజ, నట్టా విజయ, వీరారెడ్డి, అంజయ్య గౌడ్, ఈర్ల రవి, మారబోయిన గట్టయ్య, రమేష్, అఫ్జల్, వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

నిడమనూరు,మార్చి 28(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని బంటువారిగూడెం గ్రామానికి చెందిన ప్రమాదవశాత్తు మరణించిన గుండెబోయిన శంకరయ్య గత 5 ఏండ్ల క్రితం విద్యుత్ షాక్ కు మృతి చెందాడు .ఈ విషయం పై బంటువారిగూడెం కాంగ్రెస్ మండల యూత్ నాయకులు మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు బాధిత కుటుంబానికి చెక్కు మంజూరు కాకుండా నిలిపివేశారు.ఈ విషయంపై మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే

జయవీర్ రెడ్డిల దృష్టికి తీసుకవెళ్లడంతో వెంటనే గుండెబొయిన శంకర్ విద్యుత్ షాక్ గురై మరణిస్తే ఎన్ని సంవత్సరాలకు బాధిత కుటుంబానికి చెక్కు మంజూరు చేస్తారని ప్రశ్నించగా..చెక్కు ను గత పాలకులు నిలిపివేశారు.ఈవిషయం పై విద్యుత్ ఎస్సీ తో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతు తక్షణమే చెక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే చెప్పడంతో 15 రోజుల్లోనే 5లక్షల చెక్కు మంజూరు చేశారు.అనంతరం కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సింది పోయి...ప్రభుత్వం మంజూరు చేయాల్సిన చెక్కును నిలిపి బాధిత కుటుంబానికి డబ్బులు అందజేయకుండా నిలిపివేస్తే ప్రస్తుత నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కేవలం 15 రోజుల్లోనే బాధిత కుటుంబానికి 5లక్షల చెక్కును మంజూరు చేయించడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.వారి వెంట గుండె బోయిన వినోద్, సైదులు,శివ,శివేందర్, తదితరులు,పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలనిఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్

నాగిరెడ్డిపేట్,మార్చి28(ప్రజాజ్యోతి): కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం (శాంతి సమావేశం) నిర్వహించారు.హిందువుల పండుగైన ఉగాది,ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్,పండగలు ఏకకాలంలో వస్తున్న సందర్భంగా శాంతి భద్రతల దృష్ట్యా

మతపెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు .ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయంలో జరిగే ఉత్సవాలను ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదివారం జరిగే ఎడ్ల బండ్ల ప్రదర్శనకు గ్రామాల నుంచి తీసుకొచ్చే ప్రతి బండి వారు పోలీసులకు సహకరించాలని ఎడ్ల బండ్ల ప్రదర్శన జరిగినప్పుడు ఒకరినొకరు సహకరించుకొని ముందుకు సాగి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఎటువంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా దుకాణాలను వేసుకోవాలని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా దుకాణాలను మార్కింగ్ చేసి ఇవ్వాలని స్థానిక ఎస్సై మల్లారెడ్డికి ఆదేశించారు.ఎవరైనా మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా,సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయన్నారు. అత్యవసర,ఆపద సమయంలో మా సిబ్బంది లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎస్సై మల్లారెడ్డి,వివిధ మతాలకు చెందిన మతపెద్దలు,రాజకీయ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న కాలనీ

– పడకేసిన పారిశుధ్యం

మల్లాపూర్ మార్చి 28,ప్రజాజ్యోతి: మురుగు నీళ్లు.. దోమలు.. దుర్గంధంతో ఆ కాలనీ అంతా కంపు కొడుతుంది. మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్యం పడకేసింది. అధికారుల పనితీరు ఫోటోలకే పరిమితం అయిందని పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో కాలనీ అంతా దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారు కాలనీ కావడంతోనే పట్టింపు కరువైందా అనేది ప్రశ్నార్థకం. నెలల తరబడి డ్రెయినేజీ తీయకపోవడంతో డ్రెయినేజీ నిండా మొలకెత్తిన పిచ్చిగడ్డి అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతోంది. అయితే ఆ గ్రామానికి ప్రత్యేక అధికారి ఎంపిడివొ కావడం గమనార్హం. ఇప్పటికైన అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపడతారా..పట్టిపట్టనట్లు వ్యవహరిస్తారా వేచి చూడాలి.

భావస్వేచ్ఛను గౌరవించాలి

మొదటిపేజీ తరువాయి..

వాక్స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది.

మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 28(ప్రజాజ్యోతి ప్రతినిధి): మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా, గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు,

గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే ఉందని, వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహాల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు. వీటన్నిటిని అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, సరైన సమయంలో వైద్య చికిత్సలు పొందడం, పుట్టబోయే బిడ్డ, పుట్టిన పిల్లల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో సంభవించే ప్రతి శిశు మరణం కేసును కూలంకషంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకుంటే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుడతారని, అవయవాలు సరిగా లేకుండా పుడతారని, ముఖ్యంగా మేనరికం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకునే భోజనం పైనే భావితరాలుఆధారపడి ఉంటాయన్నారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు, పప్పులు వంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలతో పాటు, మాంసకృతులు తీసుకోవాలని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా చూసుకోవాలని, ఆయా సమయాలలో టీకాలు వేయించడం, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు, ఓఆర్ఎస్ పాకెట్లు, కొబ్బెర నీళ్లు, పళ్ళ రసాల వంటివి గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం అంతగా పుడతారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు మంచి స్థానంలో ఉండాలంటే ఇప్పటినుండే పౌష్టికాహారంతో పాటు, బాగా చదువుకోవడం, ముందస్తు ప్రణాళిక వేసుకోవడం చేయాలన్నారు. మగ, ఆడ వివక్షతను విడనాడాలని, ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు, చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్గాటించారు. దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత

సాధించేందుకు ప్రయత్నించాలని, అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుందని, ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మగపిల్లాడైన, ఆడపిల్ల అయినా ఒకటే అని, అందువల్ల ఆడ, మగ తేడా లేకుండా చూడాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతేకాక ప్రసవమైన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని ప్రసవానికి ముందు ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎట్టి పరిస్థితులలో మేనరికం వివాహాలు చేసుకోవద్దని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నుండి బయటపడేందుకు ఐరన్ మాత్రలు తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని దీనివల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత వస్తుందని, ఆరోగ్యమైన బిడ్డ పుట్టడం తల్లి తీసుకునే ఆహారం పైన ఆధారపడి ఉంటుందని, కిషోర బాలికలు, మహిళలు జంక్ ఫుడ్ తీసుకోవద్దని, ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేసినట్లయితే కిషోర బాలికలు వయసుకు ముందే రజస్వల కాకుండా ఆపవచ్చని, అలాగే బహిష్టులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. మహిళలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని, అవయవాలు సరిగా లేకపోవడం వంటి వాటితో బిడ్డలు పుడతారని, ఎంసీపీ కార్డులను తప్పనిసరిగా వాడాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాల ఎడమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పి హెచ్ సి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో పద్మ మాట్లాడారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి బయటపడిన అనిత అనే కిషోర బాలిక తనకు రక్తం ఏ విధంగా పెరిగిందో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఏఎస్పీలు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కాగా తహసిల్దార్ కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని తెలుసుకొని ఫర్నిచర్ సమస్యను తీరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి తహసిల్దార్ మధు హాసిని, పిహెచ్ సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక

బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్

లక్ష్మీదేవి పల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి: ఒకే దేశం...ఒకే ఎన్నిక అని బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం లక్ష్మి దేవిపల్లిలో బీ జె పి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అధ్యకతన ఒకే

దేశం.. ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణంపై లక్ష్మీదేవి పల్లి శ్రీనగర్ లో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడు తుందన్నారు. అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, హోమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. కావున ఈ అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాడిషా శివాజీ, కవిత, అరుణ, వినోద్ కుమార్, రాజేష్, కళ, శివకృష్ణ, సాయికుమార్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం

జిల్లా కలెక్టర్. ముజమ్మిల్ ఖాన్

ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి

జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

కూసుమంచి మార్చి 28 ప్రజా జ్యోతి విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శు

క్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

–జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

–టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

వేములవాడ,మార్చి 28, ప్రజాజ్యోతి: రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరానికి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు మీడియాలో వస్తున్న అనారోగ్యకర భాష నియంత్రణకు మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వేములవాడలోని మున్నూరుకాపు సంఘం భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గం మహాసభ జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కాకుండా ప్రజల పక్షం, పాత్రికేయుల పక్షం ఉండాలని, అదే లక్ష్యంతో ఏర్పడిన ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడుతుందని, రాబోయే కొద్దిరోజుల్లో అన్ని జిల్లాల్లో మహాసభలు నిర్వహించి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుపుతామని అన్నారు. ఐఏఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,

రాజన్న–సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. వేములవాడ నియోజకవర్గం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ, వెంటనే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వాలని తీర్మానించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని కోరుతూ మహాసభ తీర్మానించింది.

వేములవాడ నియోజకవర్గ కమిటీ ఎన్నిక...

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగరి కరుణాకర్, కార్యదర్శిగా సుంకరి నరేందర్, కోశాధికారిగా బోప్ప బిక్షపతి, ఉపాధ్యక్షులుగా అవధూత శ్రీధర్, కవ్వాల సురేందర్, ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శులుగా గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, గోపు ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు చల్లా రమేష్, వాసం వెంకటస్వామి, ఎగుమంటి మూర్తి రెడ్డి, కళ్యాడపు వెంకటమల్లు, చక్రహరి దేవేందర్ రాజు, మహమ్మద్

అబ్దుల్ రఫీక్, నడిగట్ల బిక్షపతి, సయ్యద్ షబ్బీర్ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967